




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 29 గురువారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 253
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## మరోసారి లాక్‌డౌన్..?

- దేశంలో 1011 దాటిన కరోనా కేసులు..
- బాడీపెయిన్స్, జలుబు, దగ్గు వంటి కరోనా లక్షణాలతో బాధపడుతున్న ప్రజలు
- కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో కొత్త కేసులు
- కేరళాలో అత్యధికంగా కేసుల నమోదు
- అప్రమత్తమైన కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ

2




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

కరోనా మహమ్మారి మరోసారి చాపకింద నీరులా వ్యాప్తి చెందుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని వారాలుగా తగ్గుముఖం పట్టిందని భావించిన కోవిడ్-19 కేసులు, ఇప్పుడు మళ్ళీ పెరుగుతున్న సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజా సమాచారం (మే 26, 2025 నాటికి) ప్రకారం, దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి మార్కును దాటి 1011కు చేరుకోవడం ఈ సంవత్సరంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు బాడీ పెయిన్స్, జలుబు, దగ్గు వంటి కరోనా లక్షణాలతో బాధపడుతున్నారు. దీనికి తోడు, నిరంతరం పెరుగుతున్న కేసుల సంఖ్య, ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో కొత్త కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కేరళ: అత్యధికంగా 430 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర: 212 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఢిల్లీ: 104 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. గుజరాత్: 88 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. తమిళనాడు: 79

## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు

- తొలిసారి 1995లో టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు
- అప్పటి నుంచి గత 30 ఏళ్లుగా నిర్విరామంగా పదవీబాధ్యతలు
- ఏకగ్రీవంగా చంద్రబాబు ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల ప్రకటన
- సభా వేదికపైనే పార్టీ జాతీయ అధ్యక్షునిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

2



**కడప-నవభూమిబ్యూరో**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండో రోజు సమావేశాల్లో ఈ మేరకు పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత సభ వేదిక పైనే ప్రమాణ స్వీకారం చేశారు. ప్రతి రెండేళ్లకోసారి అధ్యక్షుడిని ఎన్నుకోవడం పార్టీలో ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నిక కోసం పిలుపునిచ్చారు. అయితే చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఆయన్ని ఏకగ్రీవంగా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన ఈ పదవిలో మరొక రెండేళ్లు కొనసాగనున్నారు. చంద్రబాబు తొలిసారి 1995లో టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి గత 30 ఏళ్లుగా ఎలాంటి విరామం లేకుండా ఈ పదవిలో కొనసాగుతూ పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. రాష్ట్ర విభజన (2014) వరకు రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న ఆయన.. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. దీంతో అనుభవం, నాయకత్వ నైపుణ్యం, పార్టీపై ఆయనకు ఉన్న

## నేనే వస్తున్నా..

- కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు మాజీ సీఎం కేసీఆర్ హాజరు
- రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణుల సూచనలు, సలహాల మేరకు నిర్ణయం
- ఫాం హౌజ్‌లో కేటీఆర్,హరీశ్‌తో విస్తృత చర్చలు
- విచారణకు వెళ్లి వచ్చిన ఇంజనీర్లు,అధికారులతో మంతనాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ లో చోటు చేసుకుంటున్న పరి ణామాలతో రాజకీయంగా ఉచ్చు బిగించేందుకు ఇదే సరైన సమయంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఇటు కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. వరుసగా రాజకీయ సమీకరణాలతో పాటుగా వెంటాడుతున్న కేసుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అటు కేటీఆర్ కు ఫార్ములా ఈ రేసు కేసులో మరో సారి నోటీసులు అందాయి. ఈ సమయంలోనే కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ మంత్రాంగం తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఫిక్స్ చేసేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జూన్ 2న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైన ప్రకటన వెలువడే అవకాశం

## నారా లోకేష్‌కు ప్రమోషన్?

- లోకేష్ ప్రమోషన్‌పై చంద్రబాబు నిర్ణయం..!?
- టీడీపీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా ఛాన్స్
- డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అభిమానుల వత్తిడి
- నేడో రేపో చంద్రబాబు ప్రకటించే అవకాశం

2



**కడప-నవభూమిబ్యూరో**

టీడీపీ మహానాడు వేదికగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. రెండో రోజు మహానాడులో భాగంగా పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబు మరో సారి ఎన్నిక కానున్నారు. ఇదే సమయంలో

## ఎన్టీఆర్ గొప్ప దార్శనికుడు

- ఎన్టీఆర్‌కు ప్రధాని మోదీ నివాళి
- ఎన్టీఆర్‌ను కొనియాడిన మోదీ
- ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందా
- నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్న ప్రధాని

2



## కాంగ్రెస్‌తో మంతనాలు

- కాంగ్రెస్‌లో చేరేందుకు కవిత రాయబారాలు
- ముఖ్యనేత ద్వారా అధిష్టానం దాకా వెళ్లిన కవిత
- సీఎం రేవంత్,టీపీసీసీ నేత మహేశ్‌తో అధిష్టానం చర్చలు
- ప్రస్తుత పరిస్థితుల్లో వద్దే వద్దన్న నేతలు
- దీంతో కాంగ్రెస్‌లో కవిత చేరికకు బ్రేక్

2


**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కాంగ్రెస్‌లోకి కవిత ఎమ్మెల్సీ కవిత రాజకీయంగా సంచలన నిర్ణయానికి సిద్దం అవుతున్నారు. కవిత లేఖ కలకలం తో బీఆర్ఎస్ లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా కవితతో కేసీఆర్ దూతగా పార్టీ ఎంపీ సుదీర్ఘంగా చర్చించారు. కేసీఆర్ సైతం ఫోన్ లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కవిత పైన పార్టీ నేత లు ఎవరూ ఘాటు వ్యాఖ్యలు చేయవద్దని కేసీఆర్ సూచించారు. అటు కేటీఆర్ విదేశాలకు వెళ్లారు. కాగా, కవిత ఒక ముఖ్య నేత ద్వారా కాంగ్రెస్ లో చేరేందుకు రాయబారం చేసినట్లు విశ్వస నీయ సమాచారం. కవిత కాంగ్రెస్ లోకి వచ్చేందుకు చేసిన ప్రతిపాదన పైన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సీఎం

## ఇక పాదయాత్ర

- జాతీయ పార్టీల వైపు దృష్టి
- పార్టీల్లో మూసుకుపోయిన దారులు
- ఇక కొత్త పార్టీయే కవితకు దిక్కు
- పార్టీ ప్రకటన కాగానే పాదయాత్ర
- బయట జరుగుతున్న ప్రచారమిదే..

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణలో కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత లేఖ బయటకు వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకున్న అంతర్గత పోరు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికి కారణంగా మారింది. కవిత బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వస్తుందని, కొత్త పార్టీ పెడుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఇక ఈ క్రమంలో తాజాగా కవిత లేఖ పైన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మరోమారు

## నేనింతే..మారను

- నా నిర్ణయం ఇదే.. కేసీఆర్‌కు తెగేసి చెప్పిన కవిత!
- లేఖ బయటికి ఎలా లీక్ అయ్యిందో తేల్చాలన్న తనయ
- పార్టీలో నా స్థానమేమిటో ఇప్పటికైనా ప్రకటించాలి
- ఇవి తేల్చకపోతే కొత్త కుంపటి ఖాయమన్న కవిత

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత పోరు కొనసాగుతూనే ఉంది. పార్టీలో తనకు ప్రాధాన్యత దక్కటం లేదని, తన పైన కుట్రలు చేస్తున్నారని బాహాటంగా వాపోయిన కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ బయటకు రావడంతో ఆ లేఖ ఎలా బయటకు వచ్చిందో చెప్పాలంటూ కవిత డిమాండ్ చేశారు. కెసిఆర్ దేవుడు, కేసీఆర్ చుట్టూ ఉన్న వాళ్ళే దెయ్యాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
ఒకరకంగా అన్న కేటీఆర్‌ను టార్గెట్ చేసిన కవిత తనదైన వ్యాఖ్యలు చేశారు. ఇక కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేటీఆర్ అంతర్గత విషయాలను అంతర్గతంగా చర్చించాలంటూ ఇన్ డైరెక్ట్ గావ్యాఖ్యానించారు. ఆపై కవిత కొత్త పార్టీ పెడతారని జరుగుతున్న చర్చ, తెలంగాణ జాగృతి నేతలతో కవిత నిర్వహిస్తున్న సమావేశాలు వెరసి బి ఆర్ ఎస్ రాజకీయం రసవత్తరంగా మారింది.

## తెలంగాణ కాంగ్రెస్‌పై అధిష్టానం దృష్టి

- తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి భేటీ
- హైదర్‌గూడ క్యాంపు ఆఫీసులో వరుస సమావేశాలు
- పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- తొలుత ఆదిలాబాద్ లోక్‌సభ నేతలతో చర్చలు
- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతోనూ విడిగా భేటీ

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రస్తుతం హైదరాబాద్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ బలోపేతం, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పనితీరుపై ఆమె సమీక్షలు జరుపుతున్నారు.
హైదర్‌గూడలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ఈ సమీక్షలకు వేదికైంది. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన జరుగుతున్న ఈ భేటీలలో మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో ఆమె చర్చలు జరుపుతున్నారు. పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం.
బుధవారం నాడు మీనాక్షి నటరాజన్ వివిధ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజ్‌గిరి స్థానాలపై దృష్టి సారించారు. ఈ సమావేశాలలో ఆయా నియోజకవర్గాల పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్‌ఎమ్మెల్యేలతో పాటు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కూడా మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశమై చర్చించనున్నారు. ఈ విస్తృత స్థాయి సమీక్షల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని

## అరగంటలో రెండుసార్లు భారీ భూకంపం

- పరుగులు తీసిన ప్రజలు
- రిక్టార్ స్కేల్‌పై 5.2 తీవ్రతగా నమోదు
- ఆస్తినష్టం,ప్రాణనష్టం లేదన్న అధికారులు



**చురచంద్ పూర్-నవభూమిబ్యూరో**

మణిపూర్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టార్ స్కేల్ పై 5.2 తీవ్రతగా నమోదైంది. మణిపూర్ లోని చురచంద్ పూర్ జిల్లాలో అర్థరాత్రి ఒంటి గంట 54 నిమిషాలకు భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. ఎలాంటి ప్రాణహాని కలగలేదని తెలిపింది. మణిపూర్‌లో వరుస భూకంపాలు సంభవిస్తున్నాయి. తాజాగా అరగంట వ్యవధిలోనే రెండు సార్లు భూమి కంపించింది. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 5.2 గా నమోదైంది. అర్థరాత్రి ఒంటి గంట 54 నిమిషాలకు భూ ప్రకంపనలు వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. మణిపూర్ లో కేవలం 30నిమిషాల వ్యవధిలోనే రెండు భూకంపాలు అతలాకుతలం చేశాయి. చురచంద్ పూర్ లో రిక్టార్ స్కేలుపై 5.2తీవ్రత నమోదు అయింది. ఇది జరిగిన కొద్ది నిమిషాల్లోనే నోనీ ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. రిక్టార్ స్కేలుపై 2.5 తీవ్రత నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్ల లేదని తెలిపింది. " భూకంపం తెల్లవారుజామున 1 గంట 54 నిమిషాలకు 24.46 %చీ% అక్షాంశం, 93.70 %జు% రేఖాంశం వద్ద సంభవించిందని అధికారులు స్పష్టం చేశారు. భూకంపం 40 కిలోమీటర్ల లోతులో సంభవించిందని వెల్లడించారు. అయితే ఈ భూకంపం వచ్చిన కొద్ది నిమిషాలకే మణిపూర్ లోని నోనీ ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టార్ స్కేలుపై 2.5 తీవ్రత నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఆఫ్ సీస్మోలజీ స్పష్టం చేసింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం తెల్లవారుజామున 2:26 గంటలకు 24.53 %చీ% అక్షాంశం, 93.50 %జు% రేఖాంశం వద్ద సంభవించింది. అయితే భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్ల లేదు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## నాగబాబుకు మంత్రి పదవి ఖాయం!


- త్వరలో మంత్రివర్గ విస్తరణ
- అసంతృప్త మంత్రులపై వేటు
- కొత్త వారికి ఛాన్స్
- నాగబాబుకు మంత్రి పదవి

2




**కడప-నవభూమిబ్యూరో**

ఏపీలో రాజకీయాలు కొత్త మలుపు తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటోంది. వైసీపీ ముఖ్య నేతలకు కేసుల ఉచ్చు బిగుస్తోంది. జగన్ సైతం లిక్కర్ కేసులో అరెస్ట్ అవుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో పాలనా పరంగా కీలక నిర్ణయాలకు చంద్రబాబు సిద్దం అవుతున్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటుగా మంత్రుల విషయంలోనూ ఊహించి నిర్ణయాలు ఉంటాయని తెలుస్తోంది. నాగబాబు మంత్రిగా చేరిక పైన ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి.
ఏపీ ప్రభుత్వంలో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు పార్టీల కూటమి ప్రభు త్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతోంది. దీంతో, రాష్ట్ర మంత్రివర్గంలో మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వనున్నట్లుగా స్వయంగా చంద్రబాబు ప్రకటించారు. ఆ తరువాత ఎమ్మెల్సీగా నాగబాబు ఎన్నికైన తరువాత మంత్రివర్గంలోకి తీసుకోవా లని నిర్ణయించారు. నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పటి వరకు మంత్రి పదవి ఎప్పుడనేది స్పష్టత రావటం లేదు. ఇదే సమయంలో ఏడాది



## నైరుతి రుతుపవనాల ప్రభావం.. మూడురోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు..!



హైదరాబాద్-నవభూమి:తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరిం చాయి. ఈ క్రమంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ క్రమంలో రుతుపవనాల ప్రభావంతో మరో మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ దక్షిణ వైపునకు వంగి ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మూడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీ టర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైద రాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.గురువారం ఆదిలా బాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతిభారీ వానలు పడుతాయని పేర్కొంది.

## డాక్టర్, డీఎస్పీ అంటూ డ్రామా.. వెలుగులోకి కి'లేడీ' చీకటి బాగోతం




హైదరాబాద్-నవభూమి:సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో, అమాయకులను మోసం చేస్తున్న కిలాడీ లేడీ సరిత అలియాస్ ప్రత్యూషను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. తాను ఐఏఎస్ అధికారిని, డాక్టర్, డీఎస్పీ కూతురు అంటూ వివిధ హోదాలను చెప్పుకుంటూ యువకులను మోసం చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. మొదట హాస్టళ్లలో దొంగతనాలు చేసి, ఆ తర్వాత డబ్బున్న వారిని లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు.ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు మోసాలకు అలవాటుపడుతున్నారు. అమాయకులను టార్గెట్ చేసుకొని నిండా ముంచుతున్నారు. తమను తాము గొప్ప వ్యక్తులుగా పరిచయం చేసుకొని అవతలి వాళ్లు చాలు సులభంగా బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడా లేకుండా టానీ ట్రాప్ ద్వారా మోసాలు చేస్తున్నారు. తాజాగా ఓ కిలేడీ లేడీ చీకటి బాగోతం వెలుగులోకి వచ్చింది. తనను తాను ఐఏఎస్ అధికారిని, డాక్టర్, డీఎస్పీ కూతురు అంటూ వివిధ వేషధారణలతో యువకులను మోసం చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కిలాడీ లేడీ సరిత అలియాస్ ప్రత్యూషను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మోసాల పరంపర, చోరీల చరిత్ర చూసి పోలీసులు సైతం షాక్‌కు గురయ్యారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడితండాకు చెందిన సరిత.. మొదట విద్యార్థిని ముసుగులో హాస్టళ్లలో ఉంటూ తోటి యువతుల సెల్ ఫోన్లు, నగదు దొంగిలించేది. ఆ తర్వాత డబ్బున్న వారిని లక్ష్యంగా చేసుకుని, తాను డాక్టర్, ఐఏఎస్, డీఎస్పీ కూతురు అంటూ రకరకాల హోదాలను చెప్పుకుంటూ మోసాలకు పాల్పడటం మొదలుపెట్టింది. ఏడాది క్రితం ఒక వైద్యుడిని ఇలాగే బెదిరించి రూ. 5 లక్షలు వసూలు చేసింది. మరో యువకుడిని ట్రాప్ చేసి అడిగినంత డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేసింది. మూడు రోజుల క్రితం 'డయల్ 100'కు ఫోన్ చేసి తాను డీఎస్పీ సతీమణిని అంటూ ఒకసారి, యువతి హత్య జరిగిందని మరోసారి తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను ఆటపట్టించింది.నిన్న (మే 27) ఒక చోరీ కేసులో సరితను అరెస్టు చేయగా.. విచారణలో ఆమె మోసాల చిట్టా బయటపడింది. సరితపై చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ టూ టౌన్, మిర్యాలగూడ వన్ టౌన్, నార్కట్‌పల్లి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పలు చోరీ కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ఆమెను రిమాండ్‌కు తరలించారు. ఆమె మోసాల బారిన పడిన మరికొంత మంది బాధితులు కంప్లైంట్ చేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. కాగా, ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు చాలా మంది ఇలాంటి మార్గాలను ఎంచుకుంటున్నారని వాస్తవాలు తెలుసుకోకుండా మోసపోవద్దని సూచిస్తున్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్ మరో భారీ శుభవార్త..

హైదరాబాద్-నవభూమి:తెలంగాణలోని రేవంత్ సర్కార్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పుకొచ్చింది. ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అలానే సమాజంలోని భిన్న వర్గాలు వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి కూడా చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే రేవంత్ సర్కార్ ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇప్పుడు వారికి మరో శుభవార్త చెప్పింది. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని తెలంగాణ స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఆ వివరాలు..మంత్రి సీతక్క ట్రాన్స్‌జెండర్లకు శుభవార్త చెప్పారు. దివ్యాంగుల కోటాలో వారికి ఇందిరమ్మ ఇళ్లు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా హైదరాబాద్‌లోని సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ట్రాన్స్‌జెండర్లను అభినందించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని.. దీనిలో భాగంగానే.. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం కూడా చర్యలు తీసుకుటున్నామని చెప్పుకొచ్చారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని సీతక్క గుర్తు చేశారు. ఇప్పుడు తాజాగా తమ ప్రభుత్వం.. ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. దివ్యాంగుల కోటాలో వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అంతేకాక ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం కేంద్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ప్రభుత్వ విధానలను పరిశీలిస్తున్నామని చెప్పుకొచ్చారు.తెలంగాణ ప్రభుత్వం.. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా కొన్ని రోజుల క్రితం.. కొందరు ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించింది. దీని వల్ల వారికి ఉపాధి లభించడమే కాక సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు కూడా దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుతం తెలంగాణలో హైదరాబాద్‌తో సహా కొన్ని ప్రధాన నగరాల్లో.. ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది ట్రాన్స్‌జెండర్లు గౌరవప్రదమైన ఉద్యోగాలు పొందేందుకు ముందుకు రావాలని మంత్రి సీతక్క కోరారు. ట్రాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణ కోసం త్వరలోనే మరిన్ని మైత్రి క్లినిక్‌లు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. ఇక తాజాగా వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ దవాఖానలో కలెక్టర్ సతీమణి ప్రసవం



పాల్వంచ-నవభూమి: ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలనే సదుద్దేశంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తన సతీమణిని పాల్వంచ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్‌లో చేర్పించారు. కాగా, బుధవారం పండంటి మగ బిడ్డకు శ్రద్ధ జీతేష్ వి పాటిల్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. గర్భవతి అయినప్పటి నుంచి ఆమెను పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్‌కు జిల్లా కలెక్టర్ ప్రతినెలా కూడా తీసుకుని వచ్చి దగ్గరుండి మరి అన్ని పరీక్షలు చేయిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ క్రమంలో కలెక్టర్ సతీమణికి నెలల నిండడంతో బుధవారం హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. జిల్లా వైద్య సమన్వయ అధికారి రవిబాబు పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాంప్రసాద్, సర్జన్ సోమరాజు దొర, డాక్టర్ ప్రసాద్ సమక్షంలో నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత గైనకాలజిస్టులు సరళ, అనూష సిజేరియన్ ఆపరేషన్ చేశారు.

# 4 ఎకరాలకు పైగా ఉన్న రైతులకు శుభవార్త..



హైదరాబాద్-నవభూమి:తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే రైతు భరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు 3.5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ పెట్టుబడి సాయం అందించగా.. మరో పది రోజుల్లో 4 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లోనూ నిధులు జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ.. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గత ప్రభుత్వ రైతుబంధు పథకం స్థానంలో రైతు భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. తొలుత ఎకరాకు రూ. 7,500 పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి ఎకరానికి రూ. 6,000 చొప్పున అందిస్తున్నారు. ఈ నిధులను రెండు విడతలుగా (ఖరీఫ్, రబీ) రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. ఇప్పటివరకు.. 3.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు సుమారు రూ. 4,000 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే జమ చేసింది. తాజా ప్రకటనతో.. భూమి పరిమితిని పెంచడం ద్వారా మరింత మంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందనున్నారు. అంటే దాదాపు 4 ఎకరాల నుంచి 10 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు ఈ నిధులు జమ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది రాష్ట్రంలోని సన్నకారు, చిన్నకారు రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించి.. పంట పెట్టుబడులకు చేయూతనిస్తుంది.రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన భరోసా కల్పించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా.. వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అంతేకాకుండా.. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు త్వరలోనే ఆయిల్ పామ్ మిల్లును ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. రైతులు సాంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా.. మార్కెట్ డిమాండ్ ఉన్న కొత్త పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని, దీనికి అవసరమైన సాంకేతిక సాయం, మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వ్యవసాయ వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

## కాంగ్రెస్‌తో మంతనాలు

రేవంత్ .. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో రేవంత్ తన అభిప్రాయం ఏంటో హైకమాండ్ ముందు తేల్చి చెప్పినట్లు పార్టీ నేతల సమాచారం. కవిత చేరితే కవిత ఇటు లేఖ తరువాత వరుసగా తన మద్దతు దారులతో మంత్రాంగా సాగిస్తున్నారు. అటు ఢిల్లీ లో కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కవిత కాంగ్రెస్ లోకి వచ్చే ప్రతిపాదన పైన తాజాగా ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్.. టీపీసీసీ చీఫ్ దృష్టికి పార్టీ హైకమాండ్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. కాగా, ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను చేర్చుకోవడం మంచిది కాదని వారిద్దరూ అభిప్రా యపడినట్లు సమాచారం. పార్టీలో కవితను చేర్చుకుంటే కేసీఆర్ కుటుంబ కలహాలకు కాంగ్రెస్ కారణమన్న తప్పుడు సంకేతాలు వెళతాయనే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ అభిప్రాయంతో కాంగ్రెస్ అధినాయకత్వం ఏకీభవించింది. ఫలితంగా కాంగ్రెస్ లోకి ఇప్పటికిప్పుడు కవితకు ఎంట్రీ లేదనేది స్పష్టం అవుతోంది. దీంతో, కవిత జూన్ 2న కీలక ప్రకటనకు సిద్దం అవుతున్నట్లు సమాచారం.కీలక నిర్ణయం కాంగ్రెస్ తో రాయబారం దాదాపు విఫలమైంది. దీంతో, కవిత తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. సొంత బలం పెంచుకునేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే తెలంగాణ జాగృతి అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని ఆమె నిర్ణయించారు. తొలుత, గతంలో తనకు బలమైన పట్టున్న సింగరేణి ప్రాంతంపై దృష్టి సారించారు. 'సింగరేణి జాగృతి' పేరిట కొత్త సంఘానికి అంకురార్పణ చేశారు. 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించారు. అదే విధంగా తాను సొంతంగా ఎదిగే క్రమంలో భాగంగా వివిధ వర్గాలకు చెందిన మేధావులు.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్‌తో సమావేశమవ్వడం, అనుబంధ సంఘాలను ప్రకటించడం, వాటిని మరింత బలోపేతం చేయడం దిశగా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. దీంతో.. కవిత జూన్ 2న ఎలాంటి ప్రకటన చేయబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## నేనే వస్తున్నా..

(1వపేజీ తరువాయి)ఉంది. అటు కేటీఆర్‌కు మరో సారి ఫార్ములా ఈ రేసు కేసులో నోటీసులు జారీ అయ్యాయి. కవిత తనకు పార్టీలో ప్రాధాన్యత పైన పట్టుబడుతున్నారు. కవిత రాసిన లేఖ పార్టీలో సంచలనంగా మారుతోంది. కేసీఆర్ సన్నిహితులు మధ్య వర్తిత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుంటే తన దారి తాను చూసుకుంటానని కవిత భీష్మించినట్లు సమాచారం. ఇదే సమయంలో కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు అందాయి. ఇలా.. అన్ని వైపులా మూకుమ్మడిగా వస్తున్న సమస్యల వేళ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయం వెల్లడించారు. విచారణకు హాజరు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయిం చారు. రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణుల సూచనలు, సలహాల అనంతరం జూన్ ఐదో తేదీన విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 9న విచారణకు హాజరవుతా నని ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు కూడా. కాళేశ్వరం కమిషన్ ఇప్పటికే వంద కుపైగా అధికారులు, ఇతర వ్యక్తులను విచారించింది. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే నడుచుకున్నామని వారిలో అత్యధికులు కమిషన్‌కు స్పష్టం చేశారు. తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ విద్యుత్తు అవకతవకలపై నియమించిన కమిషన్ నోటీసులు జారీ చేసిన సమయంలో కేసీఆర్ న్యాయస్థానాలను ఆశ్రయించారు. సుప్రీం కోర్టు నుంచి ఊరట పొందారు. దాంతో, కాళేశ్వరం కమిషన్ ఎదుట ఆయన హాజరుపై సందిగ్ధం నెలకొంది. కేసీఆర్ సిద్దం కేసీఆర్ రెండు దఫాలుగా ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుతో.. ఒకసారి కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. నోటీసులపై ఏవిధంగా స్పందించాలనే అంశం పైన సమాలోచన చేసినట్లు తెలిసింది. ఇప్పటికే విచారణకు వెళ్లి వచ్చిన రిటైర్డ్ ఇంజనీర్లతోనూ బీఆర్ఎస్ అధినేత సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. వీటికితోడు, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీ లకు డ్యామేజీ అయ్యేవరకు జరిగిన పరిణామాలపై సమాచారం సేకరించారు. సమస్యలు తలెత్త డానికి ప్రధాన కారణాలు ఏమిటన్న దానిపైనా ఆయన ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, దేశ వ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న వాటికి సంబంధించిన సమాచా రాన్ని కూడా సేకరించినట్లు తెలిసింది.

## ఇక పాదయాత్ర

(1వపేజీ తరువాయి)సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత కొత్త పార్టీ అప్పుడే కవిత కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. కవిత కొత్త పార్టీతో తనకు తానుగా ఒక రాజకీయ శక్తిగా ఎదగాలని ప్రయత్నం చేస్తుందని, కవిత త్వరలోనే పార్టీ నుండి బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జూన్ రెండవ తేదీన ఎమ్మెల్సీ కవిత బిఆర్ఎస్ ను విభేదించి పార్టీ నుంచి వైదొలగి కొత్త పార్టీ పెట్టబోతున్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రకు కవిత ప్లాన్ వైయస్ షర్మిల బాటలోనే కవిత కూడా అన్నతో విభేదించి కొత్త పార్టీ పెట్టి, పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారని బిజెపి ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. వైయస్ షర్మిల తరహాలో కవిత కూడా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను ఇబ్బందుల పాలు చేయనున్న కవిత పార్టీలో అంతర్గత విభేదాలు ఉంటే తండ్రి, కూతుళ్ళు కూర్చుని మాట్లాడుకోవాలి కానీ దానికి మధ్యవర్తులు ఎందుకు అంటూ ప్రశ్నించారు. గెలిచినప్పుడు కేసీఆర్ అందరికీ దేవుడయ్యాడు కానీ ఒక్క ఓటమి ఎదురుగానే ఇప్పుడు దెయ్యాల పైన చర్చ జరుగుతుందంటూ రఘునందన్ రావు వ్యాఖ్యలు చేశారు. కవిత బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకుంటుందని బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణా జాగృతి నేతలతో కవిత కీలక సమావేశం ఇదిలా ఉంటే మరోవైపు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి నేతలతో సమావేశం నిర్వహించారు బంజారాహిల్స్ లోని తన నివాసంలో వారితో భేటీ అయ్యారు. జాగృతి నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. ఇక ఈ సమావేశంలో తాజా పరిణామాలు, జాగృతి తరపున చేపట్టబోయే కార్యక్రమాల పైన చర్చిస్తున్నారు.

## నారా లోకేష్‌కు ప్రమోషన్?

(1వపేజీ తరువాయి)పార్టీ ముఖ్య నేత లు మహానాడు వేదికగా కొత్త డిమాండ్ చంద్రబాబు ముందు ఉంచారు. నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాలని సీనియర్లు ప్రతిపాదించారు. ఇక, ఇప్పుడు మహా నాడు వేదికగా చంద్రబాబు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.మంత్రి లోకేష్ కు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే దిశగా కసరత్తు సాగుతోంది. కొంత కాలంగా లోకేష్ కు పార్టీలో .. ప్రభుత్వంలో ప్రమోషన్ ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. అందులో భాగంగా పార్టీ మహానాడు వేదికగా పార్టీ సీనియర్లు తమ మనసులో మాట బయట పెట్టారు. చంద్రబాబు వద్ద లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు కేటాయించాలని ప్రతిపాదించారు. మహానాడు వేది కగా పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర ప్రతిపాదించారు. నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని తాము మినీ మహానాడులో తీర్మానించామనివెల్ల డించారు. పార్టీలోని వారంతా కోరుకుంటున్న విధంగా నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు ధూళిపాళ నరేంద్ర విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే మంత్రి నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టాలని తెలుగుదేశం పార్టీలో పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. సీనియర్ నేతల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోపాటు పలువురు నేతలు ఇదే విషయాన్ని బుధవారం మహానాడు వేదికగా స్పష్టం చేశారు. ఈ రోజు పార్టీ జాతీయ అధ్యక్ష్యుడిగా మరోసారి సీఎం చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఆ క్రమంలో నారా లోకేశ్‌ను సైతం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. గత ప్రభుత్వం పాలనలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారని చెప్పుకొచ్చారు. ఇదే వేదిక నుంచి చంద్రబాబు కీలక ప్రసంగం చేసారు. రాష్ట్రం మొత్తం సస్యశ్యామలం చేసే బాధ్యత తమదే అని చంద్రబాబు వెల్లడించారు. 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతుందంటే కార్యకర్తలే కారణమని చెప్పుకొచ్చారు.

## నాగబాబుకు మంత్రి పదవి ఖాయం!

(1వపేజీ తరువాయి)పాలన సమీక్షలో భాగంగా కొందరు మంత్రుల పని తీరు పై ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.కూటమి పాలన.. క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పైన సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించు కుంటున్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం లో మార్పులకు సిద్దం అవుతున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఒక మంత్రి పదవి నాగబాబుకు ఇవ్వం పైనా కొత్త చర్చ వినిపిస్తోంది. ఇప్పటికే ప్రకటించిన విధంగా నాగబాబుకే మంత్రి పదవి ఇవ్వాలా.. లేక, జనసేన కు చెందిన విశాఖ సీనియర్ నేత కొణతాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలా అనే అంశం చర్చకు వచ్చినట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. అయితే, నాగబాబుకు 2024 లో ఎంపీగా, ఆ తరువాత రాజ్యసభకు అవకాశం మిస్ అయ్యింది.

## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు

(1వపేజీ తరువాయి)పట్టుదల, ప్రజల సమస్యలపై చేస్తున్న కృషి వంటివి చంద్రబాబును మరోసారి అగ్రస్థానానికి చేర్చాయని ఆయన అభిమానులు కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. చంద్రబాబును ఈ పదవికి ఎన్నుకోవడం ద్వారా పార్టీలో ఆయన నాయకత్వం పట్ల ఉన్న విశ్వాసం, మద్దతు మరోసారి స్పష్టమైందని కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నేతలు ఈ నిర్ణయానికి సమ్మతిని తెలియజేశారు. పలువురు మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఇక చంద్రబాబు మాట్లాడుతూ.. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని.. తన బలం, బలగం తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. తనపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానన్నారు.

## మరోసారి లాక్‌డౌన్..?

(1వపేజీ తరువాయి)యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. కర్ణాటక: 49 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఇతర రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ (15), రాజస్థాన్ (13), పశ్చిమ బెంగాల్ (12), పుదుచ్చేరి (9), హర్యానా (9), ఆంధ్రప్రదేశ్ (4), మధ్యప్రదేశ్ (2), ఛత్తీస్‌గఢ్ (1), గోవా (1), తెలంగాణ (1) లలో కూడా కేసులు నమోదయ్యాయి. కోవిడ్ మరణాల సంఖ్య కూడా దేశంలో 5కి చేరిందని వార్తలు వస్తున్నాయి. ఇది ప్రజల్లో మరింత భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక్కసారిగా అప్రమత్తమైంది. కరోనా వ్యాప్తిని అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. %=వఆశీఎవఅ౦వ౦ ఖీశీతీ ˆశీబ% "%-%గుంటూరు%-%లో కరోనా పాజిటివ్ కేసులు: దేశవ్యాప్తంగా 1,000కి పైగా" కరోనా రోగుల కోసం ఆస్పత్రులలో ప్రత్యేకమైన బెడ్‌లను సిద్ధంగా ఉంచాలని కేంద్రం సూచించింది. ప్రజలు తప్పనిసరిగా మాస్కులను ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సామాజిక దూరాన్ని పాటించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది.

## ఎన్టీఆర్ గొప్ప దార్శనికుడు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన నటించిన పాత్రలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మోదీ ఆయనకు నివాళులర్పించారు. తెలుగు సినీ రంగంలో ఎన్టీఆర్ విశిష్ట నటుడని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు.

## నేనింతే..మారను

(1వపేజీ తరువాయి)మొన్నటికి మొన్న కేటీఆర్, కెసిఆర్‌తో భేటీ అయ్యి కవిత వ్యవహారం పైన చర్చించారు. ఆ తర్వాత పార్టీ ముఖ్య నేతలకు కవిత వ్యవహారం పైన ఎవరూ మాట్లాడవద్దని అంతర్గతంగా సూచించారు. ఇక అన్న చెల్లెలు పంచాయితీపైన తెలంగాణ రాజకీయాలలో రచ్చ కొనసాగుతున్న వేళ, బీఆర్ఎస్ పార్టీలోను గందరగోళ వాతావరణం చోటు చేసుకుంది ఈ నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటిపోతున్న క్రమంలో కవిత వద్దకు కెసిఆర్ తన దూతలను పంపించారు.కవితకు గల అసంతృప్తికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనేక అంశాలపైన చర్చించిన తర్వాత వీరి చర్చలు విఫలమైనట్టు తెలుస్తుంది. తనకు బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేకుంటే తన దారి తాను చూసుకుంటానని కవిత కెసిఆర్ కి చెప్పినట్లుగా సమాచారం. కొత్తపార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారని సమాచారం. బీఆర్ఎస్ లో కవితకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో, ఆ పార్టీలో ఆమె ఉండాలని అనుకోవడం లేదని కవిత అనుచరులు కూడా చెబుతున్నారు.ఈ క్రమంలోనే కవిత వరుసగా తెలంగాణ జాగృతి నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ కమిటీలను వేస్తున్నట్లుగా కూడా చెబుతున్నారు. ఇక కవిత జూన్ రెండవ తేదీన కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ప్రత్యర్థి పార్టీల నేతలు సైతం ఇదే విషయాన్ని చెబుతున్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత అంగీకరించటం లేదని, ఈ క్రమంలోనే కవిత కొత్త పార్టీ పెడతారని ప్రచారం జరుగుతున్న వేళ, పార్టీలో ప్రాధాన్యం విషయాల్లో కవిత తండ్రికి తెగేసి చెప్పినట్టు ప్రస్తుతం చర్చ జరుగుతుంది.

## తెలంగాణ కాంగ్రెస్‌పై అధిష్టానం దృష్టి

(1వపేజీ తరువాయి)అంచనా వేసి, తదుపరి చర్యలకు రూపకల్పన చేయనున్నట్లు తెలుస్తోంది.

### వివాహేతర సంబంధం: మహిళ ఆత్మహత్య

రాజోలి-నవభూమి:వివాహేతర సంబంధం విషాదం నింపింది. ఈ ఘటనలో ప్రియుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా... మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో కలకలం రేపింది. ఈ విషాదకర సంఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక ఎస్సై జగదీశ్వర్ వెల్లడించారు.

# యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్‌కు కండిషన్లు పెట్టిన పుతిన్



**ఉక్రెయిన్-నవభూమి:** గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. ఈ భీకర పోరును ఆపేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు ఆయన పలు కఠినమైన షరతులు విధించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ ఎట్టిపరిస్థితుల్లోనూ నాటో కూటమిలో చేరకూడదన్నది పుతిన్ ప్రధాన డిమాండ్‌గా ఉంది. నాటో విస్తరణను తక్షణమే నిలిపివేయాలని, ఈ మేరకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఉక్రెయిన్‌తో పాటు జార్జియా, మోల్డోవా వంటి మాజీ సోవియట్ దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వకూడదని కూడా స్పష్టం చేసినట్లు సమాచారం. వీటితో పాటు, ఉక్రెయిన్ తటస్థంగా వ్యవహరించాలని, రష్యాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, స్తంభింపజేసిన రష్యన్ ఆస్తుల సమస్యను పరిష్కరించాలని, ఉక్రెయిన్‌లోని రష్యన్ మాట్లాడే ప్రజలకు రక్షణ కల్పించాలని పుతిన్ షరతులు విధించినట్లు రాయిటర్స్ తెలిపింది. మరోవైపు, శాంతి చర్చల ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ రష్యా దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో నాలుగు సరిహద్దు గ్రామాలను రష్యా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ప్రతిపాదన చేశారు. పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలకు అంగీకారం కుదరకపోతే, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి త్రైపాక్షిక చర్చలకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ గురువారం 28 ၊ మే ၊ 2025

## స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలు నిలిపివేసిన అమెరికా

అమెరికా అన్ని దేశాల్లోని తన దౌత్య కార్యాలయాల్లో విద్యార్థి వీసాల ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై నిఘా ఉంచనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బుక్ చేసుకున్న ఇంటర్వ్యూలు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. భద్రత దృష్ట్యా నిబంధనలు కఠినతరం చేస్తున్నామని, చదువు పేరుతో ఆందోళనలు సృష్టించేవారికి వీసాలు ఇవ్వబోమని అధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంపై నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న దౌత్య కార్యాలయాల్లో విదేశీ స్టూడెంట్ వీసాల ఇంటర్వ్యూలను అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా అకౌంట్లపై కఠిన తనిఖీలకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోన్న నేపథ్యంలో అమెరికాలో తమ భవిష్యత్తుపై అంతర్జాతీయ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో డిప్లొమాటిక్ కేబుల్ ద్వారా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. 'ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుంది. విద్యార్థి లేదా ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసాల కోసం సోషల్ మీడియా స్క్రీనింగ్, పర్యవేక్షణలో భాగంగా కొత్త వీసా అపాయింట్‌మెంట్‌లను ఇకపై షెడ్యూల్ చేయవద్దు'అని రూబియో ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు త్వరలో విడుదలయ్యే అవకాశం ఉందని కూడా ఆయన చెప్పారు. ఇప్పటికే బుక్ అయిన ఇంటర్వ్యూలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని డిప్లొమాటిక్ కేబుల్ స్పష్టం చేసింది.

ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థుల ప్రవేశ నిబంధనలు మరింత కఠినతరం చేసే ప్రయత్నాల్లో భాగమని దీనిని భావిస్తున్నారు. నేషనల్ సెక్యూరిటీతో పాటు క్యాంపస్‌లలో ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళనలను సాకు చూపుతూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం అమెరికా స్టేట్ డిపార్టుమెంట్ లేదా హోంల్యాండ్ సెక్యూరిటీ దీనిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.

వీసా ఇంటర్వ్యూ నిలుపుదల ఉత్తర్వుల జారీకి ముందు కూడా కఠిన విధానం అమలుచేస్తామనే సంకేతాలు ఇచ్చేలా రురీబియో కొన్ని వ్యాఖ్యలు చేశారు. మార్చిలో ఆయన మాట్లాడుతూ.. 'కొంతమంది విద్యార్థులు చదవడానికే కాకుండా ఆందోళనల్లో పాల్గొనడానికి అమెరికా వస్తున్నారు' అన్నారు. ఉదాహరణకు, టఫ్ట్స్ యూనివర్సిటీలో డాక్టోరల్ విద్యార్థి రుమేయ్సా ఓజ్టర్క్ 'గాజా'కు మద్దతుగా ఓ కథనం రాసినందుకు అరెస్టైన విషయాన్ని ఆయన ఉదహరించారు. 'వీసా కోసం దరఖాస్తు చేసే విద్యార్థి, అమెరికా వచ్చి యూనివర్సిటీలను ధ్వంసం చేయడం, ఇతర విద్యార్థులను వేధించడం, భవనాల మీద కబ్జా చేయడం వంటి చర్యల్లో పాల్గొనాలనుకుంటే మేము వీసా ఇవ్వం' అని ఆయన స్పష్టం చేశారు.కాగా, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ, ట్రంప్ యంత్రాంగం మధ్య వివాదం నేపథ్యంలో వీసా నిలుపుదలపై ప్రకటన చేయడం గమనార్హం. కొద్ది రోజుల కిందట హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం హార్వర్డ్‌లో అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్లను నిలిపివేయాలని ప్రయత్నించింది. అయితే ఫెడరల్ న్యాయమూర్తి ఆ చర్యను అడ్డుకున్నారు. అంతేకాదు, ట్రంప్ యంత్రాంగం హార్వర్డ్‌కు ఉన్న దాదాపు 100 మిలియన్ డాలర్లు విలువైన ఫెడరల్ కాంట్రాక్టులను రద్దు చేస్తామని బెదిరించింది. మరోవైపు, యూనివర్సిటీకి బిలియన్ల విలువైన గ్రాంట్లను ఇతరత్రాలను కూడా నిలిపివేస్తామని ట్రంప్ హెచ్చరించారు.ఈ వైఖరిపై నిపుణులు తీవ్రంగా మండిపడుతున్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ లెక్చరర్ కెవిన్ ఓలీరి.. ఫాక్స్ బిజినెస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. " అసాధారణ ప్రతిభ కలగిన ఈ విద్యార్థులు అమెరికాను ద్వేషించడంలేదు. మేము ముందు వీరి నేపథ్యాన్ని పరిశీలించి, వారు ఇక్కడ చదువు పూర్తి చేస్తే ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు అవుతారు. వాళ్లకు ఇక్కడే వ్యాపారాన్ని ప్రారంభించేందుకు అవకాశాలు ఇవ్వాలి. ఎందుకంటే వాళ్లు ఇక్కడికి అందుకోసం వచ్చారు' అన్నారు. అమెరికా వెళ్లి విద్యాభ్యాసం చేయాలనుకున్న విద్యార్థులకు బిగ్ బ్యాడ్ న్యూస్. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుఎస్ ఎంబసీలో స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలు తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి గైడ్ లైన్స్ వచ్చేవరకు అడిషనల్ స్టూడెంట్ లేదా ఎక్స్ఛేంజ్ విజిటర్స్ అపాయింట్‌మెంట్ క్యాన్సల్ చేయాలంది. అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతున్న భారత విద్యార్థులకు ఈ నిర్ణయంతో భారీ షాక్ తగిలింది. కొత్త ఆదేశాలు జారీ చేయడంతో విద్యార్థి బిజినెస్ ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా ఇంటర్వ్యూ తక్షణమే నిషేధించారు. అయితే ప్రధానంగా విదేశీ విద్యార్థులకు తప్పనిసరిగా సోషల్ మీడియా స్క్రీనింగ్ అమలు చేయాలని ఉద్దేశంతోనే ఈ చర్య తీసుకున్నట్లు.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సంతకం చేసిన పత్రాలను ఉదాహరించిన పొలిటికో సమాచారంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రధానంగా తమ దేశానికి వచ్చి చదువుకునే విద్యార్థుల డిజిటల్ కార్యకలాపాలపై లోతైన దర్యాప్తు చేసేందుకే అమెరికా ఈ పెద్ద నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రక్రియ ఏ అంశాలపై దృష్టి సారిస్తుందో మాత్రం అమెరికా ఇంకా పేర్కొనలేదు.

అయితే దీనికి పై ప్రధాన ఉద్దేశం ఇజ్రాయిల్ గాజా కు సంబంధించిన అమెరికన్ క్యాంపస్‌లలో నిరసనలు ఇటీవల చెలరేగిన సంగతి తెలిసిందే. విదేశీ విద్యార్థులు పెద్దల సంఖ్యలో ఈ నిరసనల్లో పాల్గొన్నారు. ఉగ్రవాద వ్యతిరేకత, యూదులకు వ్యతిరేకంగా ఉన్న కార్యక్రమాల నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అయితే అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ట్రామీ బ్రోస్ దీనిపై మాట్లాడుతూ ఈ విధానాన్ని వివాదాస్పదంగా పరిగణించకూడదు. విద్యార్థి అయినా, పర్యాటకులు అయినా, ఏ వర్గానికి చెందిన వీసా హోల్డర్ అయినా ప్రతి ఒక్కరు తనిఖీ చేస్తాం. దీన్ని వివాదాస్పదంగా పరిగణించకూడదని అన్నారు. ప్రధానంగా అమెరికా భద్రత, సామాజిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

అయితే డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికాకు వచ్చి చదువుకుందాం అనుకున్న లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళన ఉన్నారు. వీసా ప్రక్రియ కోసం కొన్ని నెలలుగా వేచి చూస్తున్నా వాళ్లకు ఇది మరింత బ్యాడ్ న్యూస్. అమెరికాకు ప్రధానంగా చదువుకోడానికి భారత్ ,కొరియా, బ్రెజిల్, చైనా, నైజీరియా వంటి దేశాల నుంచి విద్యార్థులు పెద్ద మొత్తంలో వెళ్తారు. హార్వర్డ్ లక్ష్యంగా..

అమెరికా తీసుకునే నిర్ణయంతో విశ్వవిద్యాలయాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ హార్వార్డ్ విశ్వవిద్యాలయం పై భారీ చర్యలు ఇప్పటికే తీసుకున్నారు. యూదు వ్యతిరేకతను ప్రోత్సహించిందని విదేశీ విద్యార్థులను చేర్చుకునే హక్కును తొలగించారు. అయితే ఫెడరల్ కోర్టు ఈ నిర్ణయం పై స్టే విధించింది.

# 'కష్టజీవుల కలంయోధుడు' మునీర్





కమ్యూనిస్ట్ స్ఫూర్తికుడు, కోల్డ్ బెల్ట్ ఉద్యమ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్,కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త మరియు ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడుఎం.డి. మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారు. పోరాటాల పురిటి గడ్డలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకున్నారు. విద్యార్థి దశలోఆయన ఎ.ఐ.ఎస్.ఎఫ్‌లోనూ చేరి అనేకంగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. క్రమంగాఆయన ఎ.ఐ.వై.ఎఫ్‌లోనూ చేరి యువజన సమస్యలపై నినదించారు. ఆ క్రమంలోనేఆయన కమ్యూనిస్టు పార్టీ పోరాటోద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు.

ఎం.డి. మునీర్ 1979 లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల ఘటనలోకార్మికుల వైపు నిలబడ్డారు. 1980 లో మందమర్రిలో జరిగిన భూస్వామి హత్య కేసులోజైలుకి వెళ్ళిన ఆయన అనేక సవాళ్లని అధిగమించి 1985 లో జైలు నుండి అయ్యారు.అనంతరం ఆయన విలేఖరిగా పాత్రికేయ ప్రస్థానాన్ని ఆరంభించారు. ఆయన ప్రత్యేకంగా జర్నలిజం కోర్సులు చదువకున్ననూ అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్నికొనసాగించారు.ఎం.డి. మునీర్ సింగరేణి కార్మికుడుగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు. కోల్ బెల్ట్ ఏరియాలోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికులనుబానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు. కార్మికులలో పోరాట చైతన్యాన్ని ఆయన రగిలించారు. ఉద్యోగిగా ఉంటూ పత్రికలో పనిచేయరాదు అనే నిబంధన ఉన్నకారణంగా ఆయన సింగరేణిలో కొనసాగిస్తున్న ఉద్యోగాన్ని సైతం ఎనిమిది సంవత్సరాలముందుగానే తృణీకరించారు. తత్ఫలితంగా ఆయన తన ప్రవృత్తి అయిన పాత్రికేయ వృత్తిలో చేరారు. ప్రజా సమస్యలపై ఆయన రాజీలేని కథనాలు రాసి అశేష ప్రజానీకంమద్దతు చూరగొన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో అధికార పార్టీలకు ఊతమిచ్చే పత్రికలుకొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేద ప్రజాపక్షం వైపు నిలిచి 'ప్రజా పాత్రికేయుడు'గావెలుగొందారు.పాత్రికేయరంగంలో మేరు శిఖరంగా ఒదిగి ఎదిగిన ఎం.డి. మునీర్ అనేక దినపత్రికలలోసామాజిక, రాజకీయార్థిక అంశాలపై లెక్కించలేని వ్యాసాలను ప్రజాకోణంలోఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న 'జనంసాక్షి దినపత్రిక'లోమునీర్ వ్యాసం తనదైన విషయ విశ్లేషణలతో ప్రతిరోజూ తప్పకుండా ప్రచురింపబడేది. ఈరకంగా 'ఎవరూ చేయలేని సాహసంతో పత్రికా రంగంలో ఆయన సరికొత్త చరిత్రనుసృష్టించారు' అని సగర్వంగా చెప్పవచ్చు'. ఆయన దాదాపు అనేక పత్రికలలోనూపాత్రికేయుడిగా నిరుపమాన సేవలు అందించారు. ఎం.డి. మునీర్ నాలుగు దశాబ్దాలపాటు జర్నలిస్ట్ గాను నిబద్ధతతో పనిచేసి పాత్రికేయ రంగంలో తనకంటూ ఎన్నటికీచెదిరిపోని విశిష్టమైన స్థానాన్ని పదిలపరచుకున్నారు. ఏది ఏమైననూ ఎం.డి. మునీర్'మచ్చ లేని ప్రజా పాత్రికేయుడుగా నిలిచి పాత్రికేయ రంగానికి గొప్ప ఖ్యాతినితీసుకువచ్చారు' అని సగర్వంగా చెప్పవచ్చు.ప్రముఖ పౌర హక్కుల యోధుడు కె.బాలగోపాల్ తదితరులతో నిజనిర్ధారణలకు వెళ్ళివాస్తవాలు వెలుగులోకి తీసుకురావడంలో ఎం.డి. మునీర్ ప్రముఖంగా ఉద్యమించారు.స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి సకలజనుల సమ్మెకు ఎం.డి. మునీర్ కన్వీనర్ గాను నాయకత్వం వహించి ముందుండి ఉద్యమించారు. మంచిర్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుమరియు టి.యూ.డబ్ల్యూ.జె యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాను ఎం.డి. మునీర్సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. అంతిమంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం మునీర్ అవిశ్రాంతంగా ఉద్యమించారు. ఒక రకంగా 'ప్రశ్నించే తత్వంఆయనను గొప్ప పోరాటయోధునిగా నిలిపింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.అనారోగ్యం దరిచేరి తీవ్రంగా బాధిస్తున్ననూ తనను నమ్ముకున్న ప్రజానీకం కోసంమరియు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎం.డి. మునీర్ ఎక్కడా రాజీ పడకుండాతుది శ్వాస వరకు సమాజ హితమే లక్ష్యంగా భిన్నమైన వృత్తి రూపాలలో ఉద్యమించారు.పత్రికా రచనలో నూతన ఒరవడిని కొనసాగించి అంతిమంగా ఆయన పత్రికా రంగంలోసరికొత్త చరిత్రని సృష్టించారు. నైతికతకు ప్రాధాన్యం ఇచ్చి నీతి - నిజాయితీలకిప్రతిరూపంగా జీవించి భావి తరాలకు గొప్ప దార్శనికుడుగా నిలిచిన ఎం.డి. మునీర్ ఈనెల 25 నాడు అర్థాంతరంగా అనారోగ్యంతో మరణించారు. ఆయన మరణం కష్టజీవులకుముఖ్యంగా కార్మిక మరియు పాత్రికేయ రంగానికి తీరని లోటు. ఏది ఏమైననూ ఆయన ప్రజా హృదయాలలో ఎన్నటికి చెరగని వేగుచుక్కలా వెలుగొందుతూనే ఉంటారు. ఈసందర్భంగా నేను ఆయనకు 'వినమ్ర నివాళులు' అర్పిస్తున్నాను.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# కవిత రాజకీయ భవిష్యత్తు: కొత్త పార్టీ, బీఆర్ఎస్, బీజేపీ, లేదా షర్మిల బాట?



తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, రాసిన ఒక ఆరు పేజీల లేఖ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఈ లేఖలో కవిత, తన తండ్రి కేసీఆర్‌పై బీఆర్ఎస్‌లోని కొన్ని అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు, పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లేకపోవడంతో కొత్త పార్టీ ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో, కవిత బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరే అవకాశం ఉందని, లేదా కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే ఆమె మరో వైఎస్ షర్మిలగా మారుతుందనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. ఈ విషయాలను విశ్లేషిస్తూ, కవిత రాజకీయ భవిష్యత్తు, ఆమె నిర్ణయాలు తెలంగాణ రాజకీయాలపై చూపే ప్రభావాన్ని పరిశీలిద్దాం.

**బీఆర్ఎస్‌లో కవిత అసంతృప్తి:**

బీఆర్ఎస్ పార్టీలో కవిత స్థానం గత కొన్ని సంవత్సరాలుగా చర్చనీయాంశంగా ఉంది. 2014లో నిజామాబాద్ ఎంపీగా గెలిచిన కవిత, 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఎమ్మెల్సీగా, భారత జాగృతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలిగా తన ప్రభావాన్ని కొనసాగించారు. అయితే, బీఆర్ఎస్‌లో నాయకత్వం, వ్యూహాలు, అంతర్గత రాజకీయాల విషయంలో కవితకు తగిన ప్రాధాన్యత లభించడం లేదనే అసంతృప్తి ఆమెలో ఉన్నట్లు సమాచారం. ఈ అసంతృప్తి ఆమె తాజాగా కేసీఆర్‌కు రాసిన ఆరు పేజీల లేఖలో స్పష్టంగా వ్యక్తమైనట్లు తెలుస్తోంది.

లేఖలో, కవిత బీజేపీని మరింత గట్టిగా ఎదుర్కోవాలని, పార్టీలోని కొన్ని నెగిటివ్ అంశాలను సరిదిద్దాలని సూచించినట్లు సమాచారం. ఈ లేఖ బయటకు రావడంతో, బీఆర్ఎస్‌లో అంతర్గత కలహాలు, కవిత అసంతృప్తి బహిర్గతమైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన కవితకు శంషాబాద్ విమానాశ్రయంలో బీఆర్ఎస్ నేతలు స్వాగతం పలకకపోవడం కూడా ఈ అసంతృప్తిని బలపరిచే సంఘటనగా చెప్పబడుతోంది.

**కొత్త పార్టీ ఏర్పాటు:**

కవిత బీఆర్ఎస్‌ను వీడి కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే, ఆమె మరో వైఎస్ షర్మిలగా మారుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. వైఎస్ షర్మిల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ (వైఎస్ఆర్‌టీపీ) ఏర్పాటు చేసి, తెలంగాణలో రాజకీయంగా పోటీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, షర్మిల పార్టీ గణనీయమైన విజయాన్ని సాధించలేకపోయింది, ఆమె తర్వాత కాంగ్రెస్‌లో చేరారు.

కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే, షర్మిల బాటలోనే నడుస్తుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, కవిత లేఖను రాజకీయ పంచాయితీగా, లేదా కేసీఆర్ కుటుంబంలో ఆస్తుల పంపకాల విషయంలో చిచ్చుగా అభివర్ణించారు. ఇదే సమయంలో, కవిత భారత జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చే అవకాశం ఉందని కొందరు ఊహిస్తున్నారు.

కొత్త పార్టీ ఏర్పాటు చేయడం కవితకు సవాలుతో కూడిన నిర్ణయం. బీఆర్ఎస్‌కు తెలంగాణలో బలమైన కేడర్, ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, ఆ పార్టీ నుంచి విడిపోయి కొత్తగా పార్టీ స్థాపించడం రాజకీయంగా రిస్క్‌తో కూడుకున్నది. షర్మిల ఉదాహరణను గమనిస్తే, కొత్త పార్టీ ద్వారా ప్రజల మద్దతు సంపాదించడం అంత సులభం కాదు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును విభజించడం ద్వారా కవిత కొత్త పార్టీకి ఆదరణ పొందినా, కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ పార్టీలతో పోటీపడటం కష్టసాధ్యం.

**బీజేపీలో చేరితే కవిత భవిష్యత్తు:**

కవిత బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరే అవకాశం గురించి కూడా ఊహాగానాలు జరుగుతున్నాయి. బీజేపీ నేతలు కవిత బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే, కవిత లేఖలో బీజేపీని గట్టిగా ఎదుర్కోవాలని సూచించినట్లు తెలుస్తుంది, ఇది ఆమె బీజేపీలో చేరే అవకాశాన్ని సందేహాస్పదంగా చేస్తుంది.

ఒకవేళ కవిత బీజేపీలో చేరితే, ఆమెకు రాజకీయంగా ఎలాంటి అవకాశాలు ఉంటాయి? బీజేపీ తెలంగాణలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి కవిత వంటి ప్రముఖ నాయకురాలిని స్వాగతించే అవకాశం ఉంది.



కవితకు నిజామాబాద్‌లో గణనీయమైన రాజకీయ ప్రభావం ఉంది, ఆమె చేరిక బీజేపీకి, బీఆర్ఎస్ ఓటు బ్యాంకులో కొంత భాగాన్ని సంపాదించే అవకాశం కల్పిస్తుంది. అయితే, బీజేపీలో చేరడం ద్వారా కవిత తన స్వతంత్ర రాజకీయ గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉంది. బీజేపీలో ఇప్పటికే బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి బలమైన నాయకులు ఉన్నారు, కవితకు అక్కడ ప్రముఖ స్థానం లభించడం కష్టం.

అదనంగా, కవిత బీజేపీలో చేరడం వల్ల తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా గట్టి దెబ్బ తగిలే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంలోని ఒక కీలక సభ్యురాలు ప్రత్యర్థి పార్టీలో చేరడం పార్టీ కేడర్‌ను నిరాశపరచవచ్చు. ఇది బీఆర్ఎస్ ఓటు బ్యాంకును విభజించి, కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.

కవిత రాజకీయ భవిష్యత్తుబీ సవాళ్లు,అవకాశాలు:

కవిత రాజకీయ భవిష్యత్తు ఆమె తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఆమె ముందున్న ఎంపికలు రెండు: ఒకటి, బీఆర్ఎస్‌లోనే ఉండి తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడంబీ రెండు, బీఆర్ఎస్‌ను వీడి కొత్త పార్టీ ఏర్పాటు చేయడం లేదా బీజేపీ/కాంగ్రెస్‌లో చేరడం. ఈ రెండు ఎంపికల్లోనూ సవాళ్లు, అవకాశాలు ఉన్నాయి.

బీఆర్ఎస్‌లో కొనసాగడం: కవిత బీఆర్ఎస్‌లోనే కొనసాగితే, ఆమెకు పార్టీలో తగిన ప్రాధాన్యత లభించేలా కేసీఆర్‌తో చర్చలు జరపవచ్చు. అయితే, పార్టీలో కేటీఆర్, హరీష్ రావు వంటి ఇతర నాయకుల ప్రభావం మధ్య ఆమెకు ప్రముఖ స్థానం సంపాదించడం సవాలుతో కూడుకున్నది. బీఆర్ఎస్ యొక్క బలమైన కేడర్, ఓటు బ్యాంకును ఉపయోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, అంతర్గత రాజకీయ ఒడిదొడుకులను అధిగమించడం కీలకం. కవిత ఈ దిశగా విజయవంతమైతే, బీఆర్ఎస్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకుని, తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రధాన నాయకురాలిగా ఉద్భవించే అవకాశం ఉంది.

కొత్త పార్టీ ఏర్పాటు: కొత్త పార్టీ స్థాపించడం అనేది అత్యంత రిస్క్‌తో కూడిన ఎంపిక. వైఎస్ షర్మిల యొక్క వైఎస్ఆర్‌టీపీ అనుభవం ఈ మార్గంలోని సవాళ్లను స్పష్టంగా చూపిస్తుంది. కవిత భారత జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చినా, బీఆర్ఎస్ ఓటు బ్యాంకును విభజించడం ద్వారా కాంగ్రెస్ లేదా బీజేపీకి పరోక్షంగా లబ్ధి చేకూర్చే ప్రమాదం ఉంది. నిజామాబాద్‌లో ఆమెకున్న వ్యక్తిగత ప్రజాదరణ ఒక అడ్వాంటేజ్ అయినప్పటికీ, కొత్త పార్టీని స్థాపించి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు సంపాదించడం అంత సులభం కాదు. ఈ ఎంపిక ఆమె రాజకీయ గుర్తింపును స్వతంత్రంగా నిలబెట్టే అవకాశం ఇస్తుంది, కానీ విజయం సాధించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

బీజేపీలో చేరడం: బీజేపీలో చేరడం ద్వారా కవితకు జాతీయ వేదిక, వనరులు లభించవచ్చు, కానీ ఆమె స్వతంత్ర రాజకీయ గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉంది. బీజేపీలో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నాయకులు ఇప్పటికే బలమైన స్థానంలో ఉన్నారు, ఇది కవితకు ప్రముఖ పాత్ర సంపాదించడాన్ని కష్టతరం చేస్తుంది. అదనంగా, బీజేపీని గట్టిగా ఎదుర్కోవాలని ఆమె లేఖలో సూచించిన నేపథ్యంలో, ఈ నిర్ణయం ఆమె రాజకీయ సిద్ధాంతాలకు విరుద్ధంగా కనిపించవచ్చు. బీజేపీలో చేరడం బీఆర్ఎస్‌కు గట్టి రాజకీయ దెబ్బ తగిలిస్తుంది, ఆమె నిజామాబాద్‌లోని ప్రభావాన్ని బీజేపీ ఉపయోగించుకోవచ్చు, కానీ దీర్ఘకాలంలో ఆమె ప్రాముఖ్యత తగ్గే అవకాశం ఉంది.

తెలంగాణ రాజకీయాలపై ప్రభావం: కవిత నిర్ణయం తెలంగాణ రాజకీయ సమీకరణలను గణనీయంగా మార్చే అవకాశం ఉంది. కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే, బీఆర్ఎస్ ఓటు బ్యాంకు విభజన జరిగి, కాంగ్రెస్ లేదా బీజేపీ బలపడే అవకాశం ఉంది. బీజేపీలో చేరితే, బీఆర్ఎస్ బలహీనపడి, రాష్ట్రంలో బీజేపీ ఉనికిని బలోపేతం చేయవచ్చు. బీఆర్ఎస్‌లోనే కొనసాగితే, పార్టీలో అంతర్గత సమతుల్యత సాధించడం ద్వారా బీఆర్ఎస్‌ను స్థిరీకరించే అవకాశం ఉంది, కానీ ఇది కవిత రాజకీయ చాతుర్యంపై ఆధారపడి ఉంటుంది.

కల్వకుంట్ల కవిత రాజకీయ జీవితం ఒక కీలకమైన మలుపు తిరిగే సమయంలో ఉంది. ఆమె అసంతృప్తి, కొత్త పార్టీ ఏర్పాటు లేదా బీజేపీలో చేరే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. షర్మిల అనుభవం ఒక హెచ్చరికగా నిలుస్తుంది, కానీ కవిత వ్యక్తిగత ప్రజాదరణ, నిజామాబాద్‌లోని ప్రభావం ఆమెకు కొంత అడ్వాంటేజ్ ఇస్తాయి. ఆమె ఎంచుకునే మార్గం ఆమె స్వంత రాజకీయ గుర్తింపును మాత్రమే కాక, తెలంగాణ రాజకీయ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తుంది. కవిత తదుపరి అడుగు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా నిలిచే అవకాశం ఉంది.

మహమ్మద్ అక్బర్
జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక
మహబూబాబాద్



# కలలో పురాతన ఆలయాలు కనిపిస్తున్నాయా.. దేనికి సంకేతమో తెలుసా?



స్వప్న శాస్త్రం హిందూ మతంలో చాలా పురాతనమైన, మర్మమైన జ్ఞానంగా పరిగణించబడుతుంది. దీని ద్వారా కలల సంకేతాలను అర్థం చేసుకోవచ్చు. మన కలలు కేవలం మానసిక కార్యకలాపాలు మాత్రమే కాదు.. అవి భవిష్యత్తు సంఘటనలు, దాచిన భావోద్వేగాలు, ఆధ్యాత్మిక సంకేతాలను కూడా సూచిస్తాయని నమ్ముతారు. ఒక వ్యక్తి తన కలలో పాత దేవాలయాలను చూసినప్పు డు.. దానికి లోతైన మతపరమైన, ఆధ్యాత్మిక అర్థం ఉంది. ఈ కలకు వెనుక ఉన్న ప్రధాన కారణాలను తెలుసుకుందాం..

గత జీవితాలతో ఆధ్యాత్మిక సంబంధం కలలో ఒక పురాతన ఆలయాన్ని చూడటం అంటే మీకు గత జన్మలో ఆధ్యాత్మిక జీవితంతో సంబంధం ఉందని సూచిస్తుంది. ఈ కల మీ ఆత్మ గతంలో తపస్సు, భక్తి లేదా సాధన చేసిందని.., ఇప్పుడు ప్రస్తుత జీవితంలో మళ్ళీ అదే మార్గం వైపు ఆకర్షితులవుతున్నట్లు సూచిస్తుంది.మతపరమైన విధుల జ్ఞాపకాలు పాత దేవాలయాల గురించి కలలు కనడం కూడా మీరు మీ మతపరమైన విధుల నుంచి దూరమయ్యారని .. దేవుడు మీకు ఆధ్యాత్మిక మార్గంలోకి తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేస్తున్నాడని సూచిస్తుంది. ఇటువంటి కల ఆత్మకి పిలుపు. ఇది మిమ్మల్ని దేవుని పుజించమని ప్రేరేపిస్తుంది.జీవితంలో స్థిరత్వం, శాంతి దేవాలయం ప్రశాంతమైన, స్థిరమైన ప్రదేశానికి చిహ్నంగా నిలుస్తుంది. జీవితంలో మానసిక ఒత్తిడి, గందరగోళం లేదా అస్థిరతతో పోరాడుతుంటే.. ఇలాంటి కలలు మీకు అంతర్గత శాంతి, స్థిరత్వం అవసరమని సూచిస్తున్నాయి. ఇటువంటి కల దైవిక శక్తి తిరిగి వస్తుందని తెలియజేస్తుందని స్వప్న శాస్త్రం పేర్కొంది.పూర్వీకుల నుంచి ఆశీర్వాదం లేదా సంకేతాలు హిందూ విశ్వాసం ప్రకారం పూర్వీకుల ఆత్మలు లేదా ఆశీర్వాదాలు కూడా పాత దేవాలయాలతో ముడిపడి ఉన్నాయి. మీకు పురాతన దేవాలయాలకు సంబంధించిన కలలు పదే పదే వస్తుంటే.. మీ పూర్వీకులు మీకు ఏదైనా సందేశం ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని లేదా ఏదైనా పవిత్రమైన పని చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తున్నారని అర్థం.భవిష్యత్తులో ఆధ్యాత్మిక ప్రయాణానికి సంకేతం. పురాతన దేవాలయాలకు సంబంధించిన కలలు తరచుగా వస్తుంటే.. భవిష్యత్తులో జరగబోయే ఆధ్యాత్మిక ప్రయాణాన్ని తెలియజేస్తున్నాయట. తీర్థయాత్ర లేదా భక్తి సంబంధిత సంఘటనకు సూచనగా పరిగణించబడతాయి. ఈ కల మీ జీవితంలో త్వరలో కొన్ని శుభకరమైన ఆధ్యాత్మిక మార్పులు జరగబోతున్నాయని సూచిస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## కమల్‌కు కన్నడ సుదీర్ఘచరిత్ర గురించి తెలియదనుకుంటా : సిద్ధరామయ్య

**చెన్నై- నవభూమి:** తమిళం నుంచి కన్నడ భాష పుట్టిం దంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల సందర్భంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలపై కన్నడిగులు మండిపడుతున్నారు. తాజాగా ఈ వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు.ఈ మేరకు నటుడి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కన్నడ పుట్టుకకు తమిళంతో సంబంధం లేదని పేర్కొన్నారు. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని వ్యాఖ్యానించారు. కమల్ హాసన్‌కు ఆ విషయాలన్నీ తెలి యవంటూ ఎద్దేవా చేశారు. 'కన్నడ పుట్టుకకు తమిళంతో సంబంధం లేదు. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఆ విషయాలన్నీ తెలియదనుకుంటా' అంటూ వ్యాఖ్యానించారు.కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు.

## తమిళనాట అప్రజాస్వామ్య పాలన హీరో విజయ్ ఆరోపణ



**చెన్నై- నవభూమి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, దురహంకారంతో కూడిన ఫాసిస్ట్ పాలన సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వంపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పోలీసు శాఖ అధికార పార్టీకి కీలుబొమ్మగా మారి, అమాయక ప్రజలపై బలప్రయోగం చేస్తూ, ప్రజల్లో ద్వేషాన్ని రెచ్చగొడుతోందని విజయ్ దుయ్యబట్టారు.స్థానిక వ్యాసర్పాడి ముల్లైనగర్ ప్రాంతంలో సోమవారం సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయన్నారు. సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను సమీపంలోని పాఠశాలలో ఉంచారని, వారికి టీవీకే కార్యకర్తలు మానవతా దృక్పథంతో బట్టలు, దుప్పట్లు, చాపలు, అత్యవసర సామగ్రి అందించారన్నారు. కానీ, పోలీసులు జోక్యం చేసుకుని, టీవీకే కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారన్నారు.


## గులాం నబీ ఆజాద్‌కు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

**న్యూఢిల్లీ-నవభూమి:** కువైట్ పర్యటనలో ఉన్న జమ్మూ కాశ్మీర్ మాజీ సీఎం, డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ చీఫ్, ఎంపీ గులాం నాబీ ఆజాద్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కువైట్‌లోని ఆసుపత్రి తరలించారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని బీజేపీ ఎంపీ బైజయంతి పాండా తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. వైద్యులు ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సౌదీ పర్యటనలో ఉండగా ఆయన అనారోగ్యనికి గురి కావడం తమను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఆయన సహకారంతో ఇప్పటి వరకు బహ్రెయిన్, కువైట్‌లలో జరిగిన పర్యటనలు పూర్తిగా ఫలవంతమైనాయని చెప్పారు. అల్జీరియా పర్యటనలో ఆయన లేని లోటు తమ బృందానికి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఎంపీ బైజయంతి పాండా స్పష్టం చేశారు.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ప్రపంచ దేశాల ఎదుట ఎండగట్టే ప్రయత్నాన్ని భారత్ చేపట్టింది. అందులోభాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలతో ఏడు బృందాలను కేంద్రం ఏర్పాటు చేసింది. ఆ యా బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. అందులోభాగంగా బీజేపీ ఎంపీ బైజయంతి పాండా నేతృత్వంలోని ఓ బృందం సౌదీలో పర్యటిస్తుంది. ఆ బృందంలో గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. ఇప్పటికే సౌదీలోని పలు ప్రాంతాలను ఈ బృందం పర్యటించిన విషయం విదితమే.ఇక పర్యటనలో భాగంగా పాకిస్థాన్‌పై గులాం నబీ ఆజాద్ పదునైన విమర్శలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న ఉగ్రవాదుల కంటే.. పాకిస్థాన్‌లో అత్యధికంగా ఉగ్రవాదులు నివసిస్తున్నారని తెలిపారు. భారత్‌లో ఉద్రిక్తతలు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ తప్పుడు సమ్మాచారాన్ని వ్యాప్తి చేస్తుందని మండిపడ్డారు. ఇదే ఆ దేశపు నైజమన్నారు. తమ ఈ పర్యటన వల్ల పాక్ ప్రచారం పూర్తి అవాస్తమని అందరికి స్పష్టమైందన్నారు.



## ఆపరేషన్ సిందూర్ లోగోను ఎవరు రూపొందించారో తెలుసా..

**కాశ్మీర్‌లోని నవభూమి:** జమ్మూ కశ్మీర్ పహల్గామ్‌లో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రదాడి మన దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే మరణించిన వారిలో అందరూ పురుషులే ఉన్నారు. ఉగ్రవాదులు మహిళలు, చిన్నారులను పక్కన పెట్టి పురుషులనే లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. ఈ దాడికి ప్రతిస్పందనగా, భారత సైన్యం మే 7న ఆపరేషన్ సిందూర్?ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని, భారత సైన్యం దాడులు చేసింది.




**ఆపరేషన్ సిందూర్ లోగో:** ఈ ఆపరేషన్‌కు సంబంధించి ప్రత్యేక లోగోను రూపొందించారు. దీని రూపకల్పనలో భారత సైన్యంలోని ఇద్దరు సైనికులు లెఫ్టినెంట్ కల్నల్ హర్ష్ గుప్తా, హవాల్దార్ సురిందర్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఈ లోగోలో సిందూర్ అనే పదం ప్రధానంగా కనిపించేలా తయారు చేశారు. అందులో ఓ అనే అక్షరం ఎరుపు రంగు సిందూరం ఉన్న చిన్న కుంకుమ భరణి మాదిరిగా రూపొందించబడింది. ఇది ప్రధానంగా మహిళలకు గుర్తుగా ఉపయోగించే సిందూరాన్ని సూచిస్తుంది. ఈ లోగో ద్వారా పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల బాధను, ముఖ్యంగా వారి భార్యల విషాదాన్ని ప్రతిబింబించడానికి గుర్తుగా ఉపయోగించారు.

**భారతీయ సంస్కృతిలో ప్రత్యేకత**

సిందూరం భారతీయ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యాన్ని కల్గి ఉంది. వివాహిత మహిళలు తమ భర్తల దీర్ఘాయుష్షు కోసం సిందూరాన్ని నుదిటన పెట్టుకుంటారు. ఈ క్రమంలో సిందూరం కేవలం ఒక అలంకారంగా కాకుండా, ఒక భావోద్వేగంగా, అనేక మంది మహిళల జీవన శైలిగా భావించబడుతుంది. పహల్గామ్ దాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన వారి భార్యలు సిందూరం లేకుండా కనిపించడం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. దీంతో ఆపరేషన్ సిందూర్ ద్వారా వారి బాధను గుర్తించి, మహిళలకు గౌరవం ఇచ్చేందుకు లోగోలో సిందూరం ప్రత్యేకంగా కనిపించేలా చేశారు.


దేశభక్తికి ప్రతీక..ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక ఆపరేషన్ మాత్రమే కాదు. దేశభక్తి, గౌరవం, బాధ, ప్రతీకారం వంటి భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఆపరేషన్ ద్వారా, భారత సైన్యం ఉగ్రవాదంపై తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. అదే సమయంలో ఈ లోగో దేశవ్యాప్తంగా ప్రజల హృదయాల్లో గౌరవం, ప్రేమ, దేశభక్తిని ప్రేరేపించేలా చేసింది. ఈ లోగో చూసిన అనేక మంది కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు.

# కెనడాకు ట్రంప్ బంపర్ ఆఫర్



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల్లో గెలిచి, పదవీ బాధ్యతలు స్వీకరించకముందు నుంచే కెనడాను తమ దేశంలో 51వ రాష్ట్రంగా విలీనం చేసుకుంటామని పదే పదే చెప్పుకొచ్చారు. ఈమధ్య కాస్త దీనిపై నోరు మెదపకపోయినప్పటికీ.. తాజాగా మరోసారి ఈ అంశంపై మాట్లాడారు. ముఖ్యంగా అమెరికా నిర్మించబోతున్న గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ వ్యవస్థను కెనడా ఉచితంగా పొందవచ్చని అన్నారు. కానీ అందుకోసం కెడనా తన దేశ 51వ రాష్ట్రంగా మారాలని అన్నారు. లేని పక్షంలో 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో అమెరికా గగన తలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా గోల్డెన్ డోమ్ అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను నిర్మించేందుకు అమెరికా సిద్ధం అయింది. ముఖ్యంగా ఈ గోల్డెన్ డోమ్ ప్రాజెక్టు నిర్మించేందుకు 175 బిలియన్ డాలర్లు ఖర్చు చేయబోతున్నారు. ఇందుకోసం ఆర్కిటిక్లో రాడార్ మరియు ట్రాకింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి కెనడా భూభాగాన్ని ఉపయోగించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ప్రాజెక్టులో భాగం అయ్యేందుకు కెనడా కూడా ఆసక్తి కనబరుస్తోంది. ఒకవేళ కెనడా భూభాగం ఇస్తే.. ఉత్తర అమెరికా ముందస్తు హెచ్చరిక సామర్థ్యాలను ఈ ప్రాజెక్టు గణనీయంగా పెంచుకుందని రిటైర్డ్ యుఎస్ ఎయిర్ ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్ హెర్క్ తెలిపారు.అయితే కెనడా ఈ ప్రతిపాదనపై ఇంకా అధికారికంగా స్పందించలేదు. కాకపోతే అమెరికా అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కెనడా మాజీ రక్షణ మంత్రి బిల్ బ్లెయిర్ దీనిపై స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనం పొందాలంటే ఈ ప్రాజెక్టులో భాగం కావడం అవసరం అని చెప్పుకొచ్చారు. ఇలాంటి సమయంలోనే డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ కామెంట్లు చేశారు. ముఖ్యంగా తమ దేశంలో కెనడా 51వ రాష్ట్రంగా విలీనం అయితే.. గోల్డెన్ డోమ్ ను ఉచితంగా పొందవచ్చని వ్యాఖ్యానించారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు.అయితే ట్రంప్ చేసిన ఈ ప్రతిపాదనపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. కెనడా అమ్మకానికి లేదని మరోసారి స్పష్టం చేశారు. కెనడా యొక్క సార్వభౌమత్వాన్ని పునరుద్ఘాటిస్తూ.. ట్రంప్ సూచనలను ఖండించారు. ట్రంప్ చేసిన రాష్ట్ర హోదా వ్యాఖ్యలతో అమెరికా-కెనడా సంబంధాలను పునఃపరిశీలించుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. కెనడా నాయకులు.. తమ దేశం స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నట్లు ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే ఉన్నారు. ఈ పరిణామాలు అన్నీ ఉత్తర అమెరికా భద్రతా వ్యవస్థల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

## పాస్‌పోర్ట్ ఉంటే వీసాలేకుండానే ఆ దేశంలోకి ఎంట్రీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయులకు ముఖ్యంగా పర్యాటకులకు ఆగ్నేయ ఆసియా దేశం ఫిలిప్పీన్స్ శుభవార్త చెప్పింది. వీసాలేకుండానే తమ దేశంలోకి భారతీయులు ప్రవేశించవచ్చని తెలిపింది. అయితే, ఇండియన్ పాస్‌పోర్ట్ మాత్రం తప్పనిసరిగా ఉండాలని సూచించింది. న్యూఢిల్లీ లోని ఫిలిప్పీన్స్ ఎంబసీ ప్రకటన ప్రకారం.. 'భారతీయ పౌరులకు ఇప్పుడు రెండు రకాల తక్కువ కాలపరిమితి వీసా లేకుండా ఫిలిప్పీన్స్ లోకి ప్రవేశించేందుకు అవకాశం ఉంది. ఈ రెండింటికీ వేర్వేరు అర్హత ప్రమాణాలు ఉంటాయి' అని పేర్కొంది. పర్యటక ప్రదేశమైన ఫిలిప్పీన్స్.. మరింత మంది భారతీయ పర్యాటకులను ఆకర్షించే ఉదేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. తూర్కువాయ్ నీలి సముద్ర జలాలు, తెల్ల మైదాన బీచ్‌లు, అగ్నిపర్వత ప్రాంతాలతో ఫిలిప్పీన్స్ పర్యటకానికి ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు భారతీయ పర్యాటకుల కోసం మరింత సులభమైన ప్రయాణ గమ్యస్థలంగా మారుతోంది. తాజా మార్గదర్శకాలు ప్రకారం.. భారతీయ పౌరులు రెండు రకాల వీసా-రహిత ప్రవేశ ప్రయోజనాలు పొందవచ్చు:

**1. 14 రోజుల నాన్-వీసా ఎంట్రీ**

ఈ విధానంలో భారతీయ పౌరులు ఫిలిప్పీన్స్ దీవుల్లో పర్యాటక ప్రయోజనాల కోసం గరిష్ఠంగా 14 రోజులు వీసా లేకుండా ఉండవచ్చు. అయితే ఇది పొడిగించడం లేదా ఇతర రకాలుగా వీసాగా మార్చుకోవడానికి వీలుండదు. ప్రయాణ ఉద్దేశం పూర్తిగా పర్యాటకానికి మాత్రమే పరిమితం అయి ఉండాలి. ప్రయాణాన సమయానికి పాస్‌పోర్ట్ కనీసం 6 నెలలు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి. హోటల్ బుకింగ్‌లు లేదా వసతి నిర్ధారణ పత్రాలు ఉండాలి. పర్యటన ఖర్చుల భరించగలిగే స్థోమత నిర్ధారణ (బ్యాంక్ స్టేట్మెంట్లు, ఉద్యోగ ధ్రువీకరణపత్రాలు వంటివి). రిటర్న్ లేదా తదుపరి ప్రయాణ టికెట్ ఉండాలి. గతంలో ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ రికార్డ్లో ఎటువంటి ప్రతికూల సమాచారం ఉండకూడదు.

**2. 30 రోజుల వీసా-రహిత ఎంట్రీ**

నెల రోజుల విధానం ద్వారా అక్కడకు వెళ్లే భారతీయులు 30 రోజుల పాటు వీసా లేకుండా ఫిలిప్పీన్స్ లో ఉండే అవకాశం పొందుతారు. అయితే ఇది కేవలం కొన్ని ప్రధాన దేశాల వీసా లేదా శాశ్వత నివాస అనుమతులు కలిగి ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ఈ-వీసా విధానం ప్రకారం, దరఖాస్తుదారులు evisa.gov.ph వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అవ్వాల్సి ఉంటుంది. అలాగే, పాస్‌పోర్ట్ (గరిష్ఠంగా ప్రయాణానంతరం కనీసం 6 నెలల పరిమితి ఉండాలి). ప్రభుత్వ సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, వసతి నిర్ధారణ పత్రం (హోటల్ బుకింగ్‌లు వంటివి), తిరుగు ప్రయాణం లేదా తదుపరి ప్రయాణ టికెట్, ప్రవేశ సమయంలో ఖర్చులకు సరిపడే ఆర్థిక ఆధారాలు ( బ్యాంక్ స్టేట్‌మెంట్లు, వేతన పేస్లిప్పులు). ఈ వివరాలతో పాటు, దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో సమాచారం నింపి సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది.

## గాల్లోనే పేలిపోయిన మస్క్ రాకెట్



**న్యూఢిల్లీ-నవభూమి:** అంతరిక్ష రంగంలోనూ బలమైన ముద్ర వేయాలని భావిస్తోన్న ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన కలల ప్రాజెక్ట్ స్పేస్‌ఎక్స్ 'స్టార్‌షిప్' ప్రయోగం మరోసారి విఫలమైంది. స్పేస్ ఎక్స్ రూపొందించిన భవిష్యత్ అంతరిక్ష నౌక స్టార్‌షిప్ టెక్సాస్‌లోని ప్రయోగ కేంద్రం నుంచి బయలుదేరిన అనంతరం కొద్దిసేపు విజయవంతంగా ప్రయాణించింది. గతంలో రెండుసార్లు ముగిసిన ప్రయత్నాల కంటే ముందుకి సాగింది. రెండు దశల అంతరిక్ష నౌకగా రూపొందించిన స్టార్‌షిప్‌ను సూపర్ హెవి రాకెట్ బూస్టర్పై అమర్చారు. టెక్సాస్ గల్ఫ్ కోస్ట్‌లోని బ్రౌన్స్‌విల్లే సమీపంలోని స్పేస్‌ఎక్స స్టార్బేస్ లాంచ్ సైట్ నుంచి భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 5.06 గటంలకు ఈ ప్రయోగం చేపట్టారు. మార్చిలో చేపట్టిన స్టార్‌షిప్ ప్రయోగం విఫలం కావడంతో కాసేపు విమానాలు నిలిచిపోయాయి. లైవ్ వెబ్‌కాస్ట్‌లో సూపర్ హెవీ రాకెట్ శక్తివంతమైన రాప్టర్ ఇంజిన్లు ప్రజ్వలిస్తూ పొగమంచు మధ్య ఆకాశంలోకి ప్రయాణించడం కనిపించింది. ఇప్పటికే ప్రయోగించిన సూపర్ హెవీ బూస్టర్‌ను మళ్లీ ప్రయోగించడంతో పునర్వినియోగ యోగ్యతను నిరూపించాలనే లక్ష్యంతో ప్రయత్నించింది. ప్రయోగం ప్రారంభమైన కొన్ని నిమిషాల తర్వాత మొదటి దశ సూపర్ హెవి బూస్టర్.. రెండో దశలో స్టార్‌షిప్ వాహనం నుంచి వేరుపడింది.

అయితే, తిరిగి సముద్రంలో దిగుతున్న సమయంలో నియంత్రణ కోల్పోయి విఫల మైంది. ఆ సమయంలో బూస్టర్‌తో కంట్రోల్ సెంటర్‌కు సంబంధం తెగిపోయింది. చివరికి అది నియంత్రణలో లేని రీతిలో సముద్రంలో పడిపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో మొదటిసారి పునర్వినియోగ భారీ రాకెట్ స్టార్‌షిప్ ప్రయోగం జనవరి 17న చేపట్టగా విఫలమైంది. టెక్సాస్‌లోని బొకాచికా వేదిక నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించారు. కానీ, అది అంతలోనే పేలిపోయింది.

**నింగిలోకి ఎగిరిన స్టార్‌షిప్**

తొలిదశ స్టార్‌షిప్ 9 నిమిషాల ప్రయాణంలో పునర్వినియోగ సబ్-ఆర్బిటల్ కక్ష్యను చేరింది. అయితే ప్రయోగ సమయంలో, స్టార్‌షిప్‌లోని ఉపగ్రహాలను విడుదల చేయాల్సిన డోర్లు మొరాయించాయి. ఇది ఒక చిన్న లోపంగా గుర్తించారు. మొత్తం ప్రయోగం 90 నిమిషాలల్లో పూర్తికావాల్సి ఉండగా.. చివరిలో వాహనం హిందూ మహాసముద్రంలో సురక్షితంగా దిగేలా ప్లాన్ చేశారు.

**ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ రాకెట్.. సముద్రంలో కూలిన స్టార్‌షిప్ బూస్టర్**


అయితే, ప్రయోగం విఫలమైనట్టు స్టార్‌షిప్ ప్రయాణం ప్రారంభమైన అరగంట తర్వాత,స్పేస్‌ఎక్స్ ప్రకటించింది: 'స్టార్‌షిప్ నియంత్రణ కోల్పోయింది. ఇది తిరుగుతూ తిరుగుతూ వాతావరణంలో తిరిగి ప్రవేశించేందుకు దిశా నియంత్రణ కోల్పోయింది' అని తెలిపింది. 'రీఎంట్రీకి అనుకూలమైన స్థితిలో ఇప్పుడు వాహనం లేదు. ఇది సురక్షితంగా తిరిగి దిగే అవకాశం చాలా తక్కువగా ఉంది' అని పేర్కొంది. అయితే, ఈ ప్రయోగం పూర్తిగా విజయవంతం కాకపోయినా, గత ప్రయోగాల కంటే ముందడుగు వేసింది.

## సెప్టిక్ ట్యాంకులో బంగారం తీయడానికి వెళ్లి నలుగురు కూలీలు దుర్మరణం



**న్యూఢిల్లీ-నవభూమి:** సెప్టిక్ ట్యాంకులో పేరుకు పోయిన బంగారం మడ్డిని బయటికి తీసుకురావడానికి లోపలికి వెళ్లిన నలుగురు కూలీలు అందులోనే ప్రాణాలు కోల్పోయారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్‌లోని ఓ జ్యుయెలరీ షాపు యజమాని వికాస్ మెహతా.. తమ సెప్టిక్ ట్యాంకులో పేరుకుపోయిన బంగారం, వెండి మడ్డిని వెలికి తీయడానికి నలుగురు కూలీలను పురమాయించాడు.జ్యుయెలరీ షాపులో రోజూ బంగారం, వెండిని సిబ్బంది ప్రాసెసింగ్ చేస్తుంటారు. ఈ ప్రాసెసింగ్ సమయంలో వెలువడే బంగారం, వెండి మడ్డిలో కొంత సెప్టిక్ ట్యాంక్‌లో పేరుకుపోయినట్లు మెహతా గుర్తించారు. దాన్ని బయటకు తీయడానికి సోమవారం అతడు ఎనిమిది మంది కూలీలను తీసుకొచ్చాడు. అయితే సెప్టిక్ ట్యాంకులో దిగేందుకు మొదట వారు నిరాకరించారు. అయితే వికాస్ మెహతా అదనంగా డబ్బులు ఇస్తానని ఆశ చూపడంతో చివరికి అంగీకరించారు.సెప్టిక్ ట్యాంకులోకి దిగేటప్పుడు కూలీలు ఎలాంటి భద్రతా పరికరాలు తీసుకెళ్లకపోవడంతో ఘోరం జరిగింది. లోపలికి వెళ్లగానే ఊపిరాడక స్పృహ కోల్పోయారు. వారిని బయటకు తీయగా అప్పటికే ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ పాల్, సంజీవ్ పాల్, హిమాంగ్షు సింగ్, అర్పిత్ యాదవ్ అనే నలుగురు కూలీలు మృతి చెందారు. మిగతా నలుగురు కూలీలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలాన్ని ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలించారు.ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా భూగర్భ సెప్టిక్ ట్యాంక్‌లోకి కార్మికులను పంపడంపై తాము దర్యాప్తు చేస్తున్నామని ఫోరెన్సిక్ నిపుణులు చెప్పారు. అందులో నిజంగానే బంగారు రజను ఉందా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆభరణాల షాపు యజమాని, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. దీనిపై రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్పందిస్తూ.. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో తరచూ సంభవిస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## గాలి జనార్ధనరెడ్డి బెంగళూరుకు తరలింపు



**బెంగళూరు - నవభూమి:** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు లో దోషిగా తేలి హైదరాబాద్‌లోని చంచల్ గూడ జైలు లో శిక్ష అనుభవిస్తున్న కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి గాలి జనార్ధనరెడ్డి ని పోలీసులు బెంగళూరు కు తరలించారు. బెంగళూరులో ఆయనపై పలు కేసులు విచారణలో ఉన్న నేపథ్యంలో, అక్కడి పోలీసులు పీటీ వారెంట్ ఆధారంగా ఆయనను అదుపులోకి తీసుకుని బెంగళూరుకు తీసుకువెళ్లారు. గాలి జనార్ధనరెడ్డితో పాటు అతని సహాయకుడు మెహఫుజ్ అలీఖాన్ ను కూడా బెంగళూరుకు తరలించారు.గాలి జనార్ధనరెడ్డి ఓబుళాపురం మైనింగ్ అక్రమాలకు సంబంధించిన కేసులో శిక్ష పడటంతో హైదరాబాద్ చంచల్‌గూడ జైల్లో ఉంటున్నారు. అయితే, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో కూడా ఆయన పలు అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్‌తో బెంగళూరు పోలీసులు చంచల్‌గూడ జైలు అధికారులను సంప్రదించారు. అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం గాలి జనార్ధనరెడ్డిని తమ వెంట బెంగళూరుకు తీసుకెళ్లారు.గనుల తవ్వకాల నిబంధనలను గాలి జనార్ధనరెడ్డి ఉల్లంఘించారని.. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన కొందరు గతంలో బెంగళూరులోని చట్టసభల ప్రతినిధుల న్యాయస్థానంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా నిందితులను వ్యక్తిగతంగా హాజరుపర్చాలని న్యాయమూర్తి సంతోష్ గజానన భట్ ఆదేశించారు. దీంతో బెంగళూరు పోలీసులు చంచల్‌గూడ జైలు నుంచి వారిని తీసుకొచ్చి బెంగళూరులోని చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులకు రిమాండ్ విధించడంతో బెంగళూరులోని పరప్పన అగ్రహార కారాగారానికి తరలించారు. తదుపరి విచారణను జూన్ 2కు వాయిదా వేశారు.కాగా బళ్లారిలో సాధారణ కానిస్టేబుల్‌గా పనిచేసిన చెంగారెడ్డి కుమారుడే మైనింగ్ కింగ్ గాలి జనార్దన్‌రెడ్డి. వాస్తవానికి చిత్తూరు జిల్లాకు చెందిన చెంగారెడ్డి కుటుంబం.. ఆ తర్వాత బళ్లారి వలస వెళ్లింది. ఆయన అత్యంత సాధారణమైన జీవితం నుంచి కోట్లకు పడగలెత్తి అత్యంత సంపన్నుడిగా ఆవిర్భవించడం వెనుక అక్రమ వ్యాపారాల చరిత్ర ఉంది. 1967లో బళ్లారిలో జన్మించిన జనార్దన్‌రెడ్డి.. కేవలం 21 ఏళ్ల వయసులో బళ్లారిలో 'ఎన్నోబుల్ ఇండియా సేవింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ'ని ప్రారంభించి ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు వసూలు చేశారు. ఎల్ఐసీకి ధీటైన సంస్థ అంటూ ప్రచారంతో ఊదరగొట్టి సామాన్యుల నుంచి డిపాజిట్లు సేకరించారు. బళ్లారితోపాటు కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుంచీ పలువురు డిపాజిట్లు చేశారు. ఈ సంస్థపై రిజర్వ్ బ్యాంక్‌కు పలు ఫిర్యాదులు రావడంతో ఎన్నోబుల్ సంస్థను ఆర్‌బీఐ మూసివేయించింది. అప్పటికే పెద్దఎత్తున పొదుపు ఖాతాల్లో డబ్బు పెట్టిన వేల మంది ప్రజలు నష్టపోయారు. అదే సమయంలో గాలి జనార్దన్‌రెడ్డి తన సోదరులైన కరుణాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డితో కలిసి చిట్‌ఫండ్ వ్యాపారం ప్రారంభించారు. ఈ క్రమంలో మైనింగ్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)ని ప్రారంభించారు. ఇనుప ఖనిజం అమ్మకాలతో భారీగా డబ్బు సంపాదించారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ద్వారా ఓఎంసీకి ఉమ్మడి అనంతపురం జిల్లాలో మైనింగ్ లీజులు పొందారు.

## తొలగించిన పీఎస్‌యూ ఉద్యోగులకు




**న్యూఢిల్లీ-నవభూమి::** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ(పీఎసయూ)ల్లో బర్తరఫ్/తొలగింపునకు గురైన ఉద్యోగులు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు కోల్పోనున్నారని కేంద్రం మంగళవారం తెలిపింది. విధి నిర్వహణలో దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు రుజువైన పీఎసయూ ఉద్యోగులను సర్వీసుల నుంచి తొలగిస్తే, వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్లు లభించవు. ఈ మేరకు 2021 నాటి సర్వీసు నిబంధనల్లో కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వశాఖ కీలక మార్పులు చేస్తూ 'కేంద్ర సివిల్ సర్వీసుల్లో (పెన్షన్) సవరించిన నిబంధనలు - 2025' ఈ నెల 22న నోటిఫై చేసింది.

## మణిపూర్ పేరు తొలగింపుపై ఆందోళనలు తీవ్రం..

**ఇంఫాల్-నవభూమి:** ప్రభుత్వ బస్సుపై నుంచి మణిపూర్ పేరును తొలగించడంపై ఆ రాష్ట్రంలో తలెత్తిన వివాదం ముదురుతోంది. మణిపూర్ సమగ్రతపై సమన్వయ కమిటీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపు మేరకు గత ఆదివారం ప్రజలు చేపట్టిన ఆందోళన మంగళవారం మరింత తీవ్రమైంది. నిరసనకారులు ఇంఫాల్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి, సైన్‌బోర్డులకు మసిపూశారు.నిరసనకారులు ఇంఫాల్ వెస్ట్‌లోని లామ్మేల్‌పాట్‌లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయాలకు తాళాలు వేశారు. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా అనే పేరున్న సైన్‌బోర్డ్‌కు మసిపూశారు. ఇంఫాల్ ఈస్ట్, వెస్ట్‌లలో ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. ఖురయిలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వరకూ మహిళా నిరసనకారులు ప్రదర్శన చేపట్టారు.

## పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో రేపు మాక్‌డ్రిల్స్.. ప్రజలను అప్రమత్తం

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5
హైదరాబాద్
గురువారం
28 । మే । 2025

**జమ్మూ కాశ్మీర్- నవభూమి:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ సరిహద్దులోని నాలుగు రాష్ట్రాల్లో రేపు మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జమ్ము కశ్మీర్ , పంజాబ్ రాజస్థాన్ గుజరాత్ లో రేపు సాయంత్రం మాక్ డ్రిల్స్ ఉంటాయని తెలిపింది. ఆ సమయంలో ప్రజలు ఇదిలా ఉండగా పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మే 7-8 తేదీల్లో




దేశవ్యాప్తంగా సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో దేశవ్యాప్తంగా 244 జిల్లాలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, అలాగే కశ్మీర్, గుజరాత్, హర్యాణా, అస్సాం వంటి రాష్ట్రాల్లో ఈ డ్రిల్స్ జరిగాయి. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి అవగాహన కల్పించడం ఈ డ్రిల్స్ లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.

## అన్నా యూనివర్సిటీలో లైంగిక దాడి కేసు..

### నిందితుడిని దోషిగా తేల్చిన కోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన అన్నా యూనివర్సిటీ లైంగిక దాడి కేసులో నిందితుడిగా ఉన్న జ్ఞానశేఖరన్ ను తమిళనాడు రాజధాని చెన్నై లోని మహిళా కోర్టు దోషిగా తేల్చింది. అతడిపై చార్జిషీట్‌లో పేర్కొన్న మొత్తం 11 అభియోగాల్లో అతడు దోషిగా తేలాడు. ఇక కోర్టు అతడికి శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. ఈ కేసు విచారణ సందర్భంగా మహిళా కోర్టు జడ్జి రాజలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని అభియోగాల్లో దోషిగా తేలినందున జ్ఞానశేఖరన్‌కు కచ్చితంగా తీవ్రమైన శిక్షపడాలని అన్నారు. అయితే జ్ఞానశేఖరన్ మాత్రం తనకు తక్కువ శిక్ష విధించాలని కోర్టును కోరాడు. తాను వృద్ధురాలైన తన తల్లితోపాటు, ఎనిమిదేళ్ల కుమార్తె బాగోగులు చూసుకోవాల్సి ఉందని, కాబట్టి తనకు తక్కువ శిక్ష విధించాలని అభ్యర్థించాడు. అన్నా యూనివర్సిటీ పరిసరాల్లో బిర్యానీ పాయింట్ నడుపుతున్న జ్ఞానశేఖరన్ గత ఏడాది డిసెంబర్‌లో 19 ఏళ్ల విద్యార్థినిపై క్యాంపస్‌లో లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధిత యువతి తన స్నేహితుడితో ఏకాంతంగా మాట్లాడుతుండగా అక్కడికి వెళ్లిన జ్ఞానశేఖరన్ ముందుగా స్నేహితుడిపై దాడి చేశాడు. ఆ తర్వాత యువతిని పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా ఆ ఘటనను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. విషయం బయట చెప్పినా, తాను పిలిచినప్పుడు రాకపోయినా వీడియో బయటపెడుతానని బెదిరించాడు. అయినా ఆ యువతి ఆ ఘటన అనంతరం తన స్నేహితుడితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ కేసు అప్పట్లో సంచలనంగా మారింది. రాజకీయంగా కూడా తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వం మహిళల రక్షణలో విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పోలీసులు ఘటనపై విచారణ జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. జ్ఞానశేఖరన్‌పై మొత్తం 11 అభియోగాలు మోపారు. ఇవాళ మహిళా కోర్టు ఆ అన్ని అభియోగాల్లోనూ అతడిని దోషిగా ప్రకటించింది. ఇక శిక్ష ఖరారు చేయాల్సి ఉంది.

## అశోకా వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ తాత్కాలిక బెయిల్ పొడిగింపు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆపరేషన్ సింధూర్‌పై సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అశోకా యూనివర్సిటీప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూదాబాద్‌కు తాత్కాలిక బెయిల్‌ను సుప్రీంకోర్టు పొడిగించింది. భావ స్వేచ్ఛ, ప్రసంగంపై ఎటువంటి ఆంక్షలు లేవని, కానీ కేసు నమోదు అయిన నేపథ్యంలో ఆన్‌లైన్‌లో ఎటువంటి పోస్టులు చేయరాదు అని కోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, దీపాంకర్ దత్తతో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. తాత్కాలిక బెయిల్ షరతును మార్చేందుకు ధర్మాసనం వ్యతిరేకించింది. గతంలో చేసిన వ్యాఖ్యలపై కేసు పెండింగ్‌లో ఉందని, ఆ విషయంపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నదని, దాని వల్ల బెయిల్ కండీషన్ మార్చలేమని కోర్టు తెలిపింది. పెహల్గామ్ ఉగ్రదాడి కానీ, ఆపరేషన్ సిందూర్ గురించి కానీ ఎటువంటి వ్యాఖ్యలు చేయవద్దు అని అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. అయితే తాత్కాలిక బెయిల్‌ను పొడిగిస్తున్నామని, వచ్చే విచారణ తేదీ నాటికి దర్యాప్తు నివేదికను సిట్ సమర్పించాలని బెంచ్ తన ఆదేశాల్లో పేర్కొన్నది. అనుచిత పోస్టులు చేసిన ఘటనలో.. ప్రొఫెసర్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. ఈ కేసులో దర్యాప్తును వేగవంతం చేయాలని హర్యానా పోలీసుల్ని కోర్టు ఆదేశించింది. జాతీయ మానవ హక్కుల సంఘానికి కూడా కేసు గురించి చెప్పాలని హర్యానా పోలీసులకు కోర్టు సూచించింది.

## పార్కింగ్ ప్లేస్ విషయంలో గొడవ.. సొసైటీ సెక్రెటరీ ముక్కు కొరికేసిన ఫ్లాట్ ఓనర్..



**న్యూఢిల్లీ-నవభూమి:**అదొక పెద్ద రెసిడెన్షియల్ సొసైటీ ఆ సొసైటీలోని ఫ్లాట్‌ల ఓనర్లంతా ధనికులే. అయితే కారు పార్కింగ్ ప్లేస్ విషయంలో ఆ సొసైటీ సెక్రెటరీ కి, ఓ ఫ్లాట్ ఓనర్‌కు మధ్య గొడవ జరిగింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో ఫ్లాట్ ఓనర్ సొసైటీ సెక్రెటరీ ముక్కు కొరికేశాడు. ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ సిటీ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అపార్టుమెంట్ పార్కింగ్‌లోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. కాన్పూర్‌లోని నరమావు ఏరియాలోని రెసిడెన్షియల్ సొసైటీకి రిటైర్డ్ ఇంజినీర్ రూపేంద్ర యాదవ్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. సొసైటీలోని రతన్ ప్లానెట్ అపార్టుమెంట్‌లో క్షితిజ్ మిశ్రా అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. అయితే ఇటీవల క్షితిజ్ మిశ్రా తన కారును పార్కింగ్ చేసే ప్రదేశంలో మరో వ్యక్తి తన కారును పార్క్ చేశాడు. ఈ విషయాన్ని క్షితిజ్ మిశ్రా సొసైటీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో అక్కడ కారును పార్క్ చేయవద్దని చెప్పమని సెక్రెటరీ రూపేంద్ర యాదవ్ ఆ అపార్టుమెంట్ సెక్యూరిటీ గార్డును ఆదేశించారు. అంతటితో సంతృప్తి చెందని క్షితిజ్ మిశ్రా.. సమస్యను తక్షణమే పరిష్కరించాలని పట్టుబట్టాడు. దాంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఆఖరికి క్షితిజ్ మిశ్రా.. రూపేంద్రయాదవ్‌పై పడి ముక్కు కొరికేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన వెంటనే రూపేంద్రయాదవ్ కుటుంబసభ్యులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు క్షితిజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నారు. కాగా క్షితిజ్ మిశ్రా.. రూపేంద్ర యాదవ్ ముక్కు కొరికిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

# ఏటీఎంను నిర్దోషిగా ప్రకటించిన బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు



**ఢాకా -నవభూమి:**1971 నాటి బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి సంబంధించి యుద్ధ నేరాల కేసులో మరణశిక్ష ఎదుర్కొంటోన్న జమాతే ఇస్లామీ పార్టీ సీనియర్ నాయకుడు ఏటీఎం అజహర్ ఉల్ ఇస్లాంను ఆ దేశ సుప్రీం కోర్టు మంగళవారం నిర్దోషిగా ప్రకటించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ రఫాత్ అహ్మద్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల కూడిన సుప్రీం కోర్టు అప్పీల్ విభాగం ఈ తీర్పును వెలువరించింది. 'ఏటీఎం అజహర్ ఉల్ ఇస్లాంను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.. ఆయనపై ఇతర కేసులు లేనట్లయితే వెంటనే విడుదల చేయాలని జైలు అధికారులకు ఆదేశించింది' అని బంగ్లాదేశ్ ప్రభుత్వ తరపున న్యాయవాది తెలిపారు. ఈ తీర్పును మార్చే ఎలాంటి అంతిమ న్యాయ స్థానం బంగ్లాదేశ్‌లో లేదని, అంతర్జాతీయ వేదికలకూ ఇది వర్తించదని ఆయన చెప్పారు. షేక్ హసీనా పదవిలో నుంచి దిగిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో గతేడాది నుంచి అస్థిరత కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

గతంలో ఆధారాలను పరిశీలించకుండా మరణశిక్ష విధించారని, దీనిని అన్యాయమైన తీర్పుగా అత్యున్నత న్యాయస్థానం అభివర్ణించినట్టు ప్రభుత్వ న్యాయవాది వివరించారు. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకించిన ఇస్లామిక్ పార్టీకి చెందిన 73 ఏళ్ల అజహర్ ఉల్ ఇస్లాం.. మానవత్వానికి వ్యతిరేకమైన నేరాల కేసులో అరెస్ట్ అయ్యారు. ఆయనపై నిర్దాక్షిణ్యంగా నరహత్యలు, బలాత్కారాలు, ఊచకోత వంటి నేరాలను మోపారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ అతడికి మరణశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును 2019 అక్టోబర్ 23న అప్పీల్ డివిజన్ మళ్లీ సమీక్షించిన తర్వాత, అజహర్ ఉల్ ఇస్లాం 2020 జూలై 19న రివ్యూ పిటిషన్ వేశారు. ఇందుకు 14 న్యాయ ఆధారాలను సమర్పించారు. ఈ తీర్పును బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి చట్ట సలహాదారుగా ఉన్న ప్రొఫెసర్ అసిఫ్ నజ్రుల్ స్వాగతించారు. షేక్ హసీనా న్యాయకత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోవడానికి కారణమైన యువత చేపట్టిన రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానిదే ఈ ఘనత అని అన్నారు. 'న్యాయబద్ధమైన ఈ తీర్పునకు అవకాశాన్ని కల్పించిన కృతజ్ఞత.. విద్యార్థుల ఉద్యమ నాయకత్వానికే దక్కుతుంది' అని నజ్రుల్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ సారథిగా ముహమ్మద్ యూనస్ కొనసాగుతున్నారు. అయితే ఈ తీర్పు వెలువడిన కొన్ని గంటల్లోనే, ఢాకా విశ్వవిద్యాలయం రాజశాహి విశ్వవిద్యాలయం లలో ప్రత్యర్థి విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శనలు ప్రారంభించాయి. లోని వామపక్ష విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి తీర్పును ఖండించారు. బాంగ్లాదేశ్ స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షిముల్ కుమ్భకర్ మాట్లాడుతూ.. 'రజాకార్లు, అల్-బద్ర్ సభ్యులను విడుదల చేస్తూ వారి నేరాలను పూర్తిగా మాఫీ చేస్తున్న తాత్కాలిక ప్రభుత్వానికి ఫాసిస్ట్ హసీనా సర్కారుకు పట్టినగతే పడుతుంది' అని హెచ్చరించారు. రివల్యూషనరీ స్టూడెంట్ యూనిటీ ప్రధాన కార్యదర్శి జబీర్ అహ్మద్ జుబైల్ .. మూడు మరణశిక్షలతో నిందితుడిగా ఉన్న ఒకరిని ఇప్పుడు పూర్తిగా నిర్దోషిగా ప్రకటించడం చూశామని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాజశాహి యూనివర్సిటీలో వామపక్ష విద్యార్థుల టార్చ్ మార్చ్‌ను ఇస్లామిక్ ఛాత్ర శిబిర్ (జమాతేకు చెందిన విద్యార్థి విభాగం) కార్యకర్తలు అడ్డుకున్నారు. వామపక్ష డెమొక్రాటిక్ స్టూడెంట్ అలయన్స్ ప్రకారం.. ఈ దాడిలో డజనుకు పైగా కార్యకర్తలు గాయపడ్డారు. శిబిర్ కూడా తమ కార్యకర్తలు గాయపడ్డారని పేర్కొంది. 2009లో బంగ్లాదేశ్ ప్రభుత్వం 1971లో పాకిస్థాన్ సైన్యానికి సహకరించిన ప్రధాన నిందితులపై యుద్ధ నేరాల కేసులు నమోదు చేసింది. ఇప్పటివరకు ఆరుగురు జమాత్-ఎ-ఇస్లామీ నేతలు, బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు మరణశిక్షకు గురయ్యారు. ఇప్పటికే మాజీ ప్రధాని హసీనా, ఆమె మంత్రిమండలి సభ్యులు కూడా గతేడాది ఉద్యమాల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నారనే ఆరోపణలపై అదే ట్రైబ్యునల్ ముందు న్యాయ విచారణ ఎదుర్కొంటున్నారు. అజహర్ ఉల్ ఇస్లాం న్యాయవాది శిశిర్ మొనీర్ మాట్లాడుతూ.. 'ఇతర ఐదుగురు నేతలు ఉరి శిక్షకు గురయ్యారు. కానీ ఆయన ప్రాణాలతో ఉండటం వల్ల నిజమైన న్యాయం దక్కింది' అని పేర్కొన్నారు. 1971 యుద్ధానికి జమాత్-ఎ-ఇస్లామీ మద్దతు ఇచ్చిన విధానం గురించి ఇప్పటివరకు ఆ పార్టీ విమర్శించలేదు. కానీ మంగళవారం ఆ పార్టీ ప్రస్తుత చీఫ్ షఫీఖుర్ రెహ్మాన్, ఆశ్చర్యకరంగా ఒక క్షమాపణను ప్రకటించారు. ధాకాలో విలేకరుల సమావేశంలో రెహ్మాన్ మాట్లాడుతూ 'మనం కూడా మానవులమే. తప్పులు జరగొచ్చు. మా పార్టీకి చెందిన ఎవరైనా, లేదా పార్టీ ద్వారా ఎవరైనా బాధితులయ్యారు అనుకుంటే, మేము వారిని హృదయపూర్వకంగా క్షమాపణ కోరుతున్నాం. దయచేసి మమ్మల్ని క్షమించండి' అని అన్నారు.

# దేశంలో కరోనా విజృంభణ




**న్యూఢిల్లీ-నవభూమి:**భారత దేశంలో కరోనా కేసులు మెల్లిమెల్లిగా పెరుగుతూ వస్తున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కొత్త కేసులు ఎక్కువగా నమోదు అవుతుండగా.. మొత్తం కేసుల సంఖ్య మాత్రం తక్కువగానే ఉంది. ఇప్పటి వరకు దేశంలో 1009 మందికి కోరనా సోకగా.. కేరళలో అత్యధికంగా 430 మందికి కొవిడ్ సోకింది. దీంతో అధికారులు అంతా అప్రమత్తం అయ్యారు. ఎక్కడికక్కడ ఆస్పత్రుల్లో ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చేస్తూనే.. ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు బహిరంగ ప్రదేశాలకు ఎక్కువగా వెళ్లకూడదని చెబుతున్నారు. మహారాష్ట్రలోని థానేలో 24 కొత్త కేసులు నమోదు అయ్యాయి. తొమ్మిది మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 46 మంది హోం క్వారంటైన్‌లో ఉన్నారు. అయితే ఒక డయాబెటిస్ రోగి మాత్రం కరోనా సోకి గత వారం మృతి చెందారు. కడియాన్-డోంబివ్లీ మున్సిపల్ కార్పొరేషన్ (కేడీఎంసీ) తన మొదటి కోవిడ్ మరణాన్ని ధృవీకరించింది. అలాగే కర్ణాటకలో వైద్యారోగ్య శాఖ మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రజలకు భరోసా ఇచ్చారు. బెంగళూరులో రోజువారీ కేసులు పెరుగుతున్నప్పటికీ.. పరిస్థితి నియంత్రణలోనే ఉందన్నారు. అయితే ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మాస్కులు ధరించే బయటకు వెళ్లాలని సూచించారు.

అలాగే మరికొన్ని రోజుల్లోనే పాఠశాలలు తిరిగి ప్రారంభించనున్న నేపథ్యంలో.. జ్వరము, జలుబు లక్షణాలు ఉన్న విద్యార్థులు ఇంట్లోనే ఉండాలని చెప్పారు. తీవ్రమైన శ్వాస సంబంధిత సమస్యలు ఉన్న వారు కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అయితే వ్యక్తిగత హైజీన్ పాటించడం, మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. మరోవైపు ఢిల్లీలో కొవిడ్ కేసుల సంఖ్య 100 దాటింది. ప్రస్తుతం 104 కొత్త కేసులు నమోదు అయ్యాయి. ఇక తెలంగాణలో ఒకే ఒక్క కేసు నమోదు అయింది. దీంతో అప్రమత్తమైన వైద్యారోగ శాఖ ఆస్పత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. గత వారం దేశంలో 257 కేసులు మాత్రమే నమోదు కాగా.. వారం రోజుల వ్యవధిలోనే 1009కి చేరుకుంది. అత్యధికంగా కేరళలో 430 కేసులు నమోదు కాగా.. అగ్ర స్థానంలో నిలిచింది. ఇక ఆ తర్వాత మహారాష్ట్రలో 209 మందికి, ఢిల్లీలో 104 మందికి, గుజరాత్‌లో 83 మందికి కరోనా సోకింది. అలాగే దేశవ్యాప్తంగా గత వారంలో ఆరు కరోనా మరణాలు సంభవించగా.. మహారాష్ట్రలో మూడు, కేరళలో రెండు, కర్ణాటకలో ఒకరు చనిపోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని నియంత్రణలో ఉంచేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి.


# పెళ్లిళ్లలో హంగులు, ఆర్భాటాలు బంద్



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రస్తుత కాలంలో పెళ్లిళ్లు అంటే.. పెళ్లి పందిరి దగ్గరి నుంచి భోజనాల వరకు.. ఫోటోషూట్‌ల దగ్గరి నుంచి బరాత్‌ల వరకు.. భారీగా ఖర్చు చేస్తున్నారు. అంత ఘనంగా పెళ్లి చేసే స్థోమత లేకున్నా అప్పులు తీసుకువచ్చి మరీ డబ్బులు మంచి నీళ్ల లాగా ఖర్చు పెడుతున్నారు. ఆ అప్పుడు తీర్చేందుకు మిగిలిన జీవితకాలం మొత్తం కష్టపడాల్సి వస్తోంది. పెళ్లిని గ్రాండ్‌గా చేయడం కోసం ఇతరులతో పోటీ పడి మరీ డబ్బులు కుమ్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఖర్చులు తట్టుకోలేక, అంత ఖర్చు చేసి పెళ్లిళ్లు జరిపించినా.. ఆ తర్వాత అదనపు వరకట్నం కోసం వేధింపులు జరుగుతుండటం.. వాటి కారణంగా మహిళలు ఆత్మహత్యలకు పాల్పడటం, కోర్టులకెక్కడం జరుగుతూనే ఉన్నాయి. అయితే ఇటీవల మహారాష్ట్రలోని పూణే నగరంలో వైష్ణవి హగవానే అని వివాహిత వరకట్న వేధింపులతో బలవన్మరణానికి పాల్పడటంతో మరాఠా సంఘం కీలక నిర్ణయం తీసుకుంది .వైష్ణవి హగవానే ఉదయం మరాఠా పెద్దలను చలించిపోయేలా చేసింది. ఈ క్రమంలో మహారాష్ట్ర మరాఠా కమ్యూనిటీ సోమవారం సంచలన నిర్ణయానికి ఆమోదం కల్పించింది. ఇక నుంచి పెళ్లిళ్ల విషయంలో అంతగా ఆర్భాటాలు వద్దని.. వీలైనంత వరకు సాదాసీదాగానే జరిపించాలని ఒక తీర్మానం చేసింది. ఎన్సీపీ బహిష్కృత నేత రాజేంద్ర హగవానే చిన్న కోడలు వైష్ణవి హగవానే అదనపు కట్నం వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలోనే మరాఠా కమ్యూనిటీ ఉన్నత కుటుంబాలకు చెందిన కొందరు పెద్దలు, రాజకీయ నాయకులు భేటీ అయి ఈ నిర్ణయం తీసుకున్నారు. వైష్ణవి హగవానే తల్లిదండ్రులు ఎన్సీపీ నేతలు. అయితే అదే పార్టీకి చెందిన నేత రాజేంద్ర హగవానే చిన్నకొడుకుకు 2023లో వైష్ణవితో పెళ్లి జరిపించారు. వారికి అడిగినంత కట్నం ఇచ్చి అంగరంగ వైభవంగా పెళ్లి జరిపించారు. కానీ అది మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. మరో రూ.2 కోట్లు అదనపు కట్నం తేవాలంటూ అత్తింటివారు వైష్ణవిని వేధించడంతో ఒకసారి నదిలో దూకి.. మరోసారి ఎలుకల మందు తిని ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

అయితే రెండు కుటుంబాలు రాజకీయాల్లో ఉండడంతో.. మరాఠా పెద్దలు విషయాన్ని పెద్దది కానివ్వకుండా పంచాయితీ పెట్టి సమస్యను పరిష్కరించాలని భావించి మాట్లాడారు. కానీ ఒక బిడ్డ పుట్టిన తర్వాత కూడా ఆ వేధింపులు అలాగే కొనసాగడంతో.. అవి తాళలేక వైష్ణవి పుణే పింప్రి-చింఛ్వాడ్‌లోని తన పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 16వ తేదీన ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె ఉరేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో రాజేంద్ర హగావానే, అతని కుమారుడు అరెస్ట్ కావడం, వైష్ణవి 10 నెలల కొడుకు ఆమె తల్లిదండ్రుల వద్దకు చేరాడు. ఈ ఘటనపై తాజాగా మరాఠా పెద్దలు ఈ నిర్ణయం తీసుకుంటూ.. ప్రస్తుతం తగిన ఆర్థిక స్తోమత లేకున్నా తల్లిదండ్రులకు అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు జరిపిస్తున్న పరిస్థితులు చూస్తున్నామని.. అయితే తాజాగా ఆత్మహత్య చేసుకున్న వైష్ణవి ఉదంతం తమను కదిలించిందని పేర్కొన్నారు. ఇక నుంచి ఆర్భాటంగా వివాహాలు జరిపించొద్దని తల్లిదండ్రులను కోరుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా వివాహాలను తాము ఏర్పాటు చేసిన నియమావళి ప్రకారమే జరిపించాలని తీర్మానించినట్లు ప్రకటించారు. ఈ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం.. పెళ్లిళ్లు సాదాసీదాగానే జరిపించాలని పేర్కొన్నారు. అత్తవారింట్లో కోడళ్లకు తగిన గౌరవం, సముచిత స్థానం లభించాలని చెప్పారు. ప్రతీ అత్త తన కోడలిని కూతురిలాగా.. కోడలు కూడా తమ అత్తను తల్లిగా భావిస్తూ తమ మధ్య బంధాన్ని ఎలాంటి గొడవలు లేకుండా సజావుగా కొనసాగాలని సూచించారు. అలాగే.. వరకట్న వేధింపులు ఎదురైనప్పుడు కుమార్తె తల్లిదండ్రులు ఎలా స్పందించాలి అనే విషయాలపైనా అవగాహన కల్పించే కార్యక్రమాలను రూపొందించాలని మరాఠా పెద్దలు తీర్మానించారు.

## 73 ఏళ్ల మహిళను పెళ్లి చేసుకుంటానని చెప్పి.. 57 లక్షలు మోసం చేశాడు



**థానే-నవభూమి:** మహారాష్ట్రలో ఓ 73 ఏళ్ల వృద్ధురాలు మోసపోయింది. ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పి.. ఓ 62 ఏళ్ల వ్యక్తి ఆమె వద్ద 57 లక్షలు ఎత్తుకెళ్లాడు. ఈ ఘటన థానే జిల్లాలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బాధిత మహిళ డోంబ్లివ్లి ఏరియాలోని నానా శంకర్‌సేట్ రోడ్డులో ఉన్న హౌజింగ్ సొసైటీ ఉంటోంది. అయితే ఓ వార్తా పత్రికలో మాట్రిమోనీ యాడ్ ఇచ్చాడు ఆ 62 ఏళ్ల వ్యక్తి. ఆ యాడ్ ద్వారా వృద్ధ మహిళకు అతను పరిచయం అయినట్లు విష్ణు నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వివేక్ కుముత్కర్ తెలిపారు. మాటలతో ఆ మహిళకు దగ్గరయ్యాడు. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించాడు. పూణెలో ప్రశాంత జీవితం గడుపుదామని అతను హామీ ఇచ్చినట్లు పోలీసులు చెప్పారు. పెళ్లికి ముందు పుణెలో ఇళ్లు కొనాలన్న ఉద్దేశాన్ని ఆ మహిళకు వ్యక్తం చేశాడతను. 35 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆమెను ఒప్పించాడు. నకిలీ ప్రాపర్టీ దస్తావేజులు, ఫోర్జరీ చేసిన బిల్లులు ఆమెకు అప్పగించినట్లు పోలీసులు చెప్పారు. ఆ మహిళ ఇంట్లో కొన్నాళ్లు తాత్కాలికంగా ఉన్న ఆ వ్యక్తి.. బంగారు ఆభరణాలను దొంగలించాడు. సుమారు 20 లక్షల ఖరీదైన నగలు ఎత్తుకెళ్లాడు. డెబిట్ కార్డును కూడా తీసుకుని సుమారు 2.4 లక్షలు విత్‌డ్రా చేసినట్లు పోలీసులు తెలిపారు. వృద్ధురాలిని మోసం చేసిన ఆ వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఆచూకీ లేని అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం .. భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దర్యాప్తును వేగవంతం చేశామని, నిందితుడిని త్వరలో పట్టుకోనున్నట్లు పోలీసులు చెప్పారు.

## ఇక భారత్‌ను చూసి పాక్ వణకాల్సిందే..



**న్యూఢిల్లీ-నవభూమి:** పహహల్గం ఉగ్రదాడి అనంతరం తన ఆయుధ సంపత్తిని పెంచుకోవడంపై భారత్ దృష్టి సారించింది. అందులోభాగంగా రష్యాతో కలిసి బ్రహ్మోస్ క్షిపణులు ఆధునిక వర్షన్ రూపొందించేందుకు భారత్ సమాయత్తమైంది. అందుకోసం ఇప్పటికే రష్యాతో భారత్ చర్చలు జరిపింది. ఈ అంశంపై ఈ ఇరు దేశాలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో ఉత్తరప్రదేశ్‌లో రూ. 300 కోట్లతో కొత్త బ్రహ్మోస్ ఫ్యాక్టరీని నిర్మించనున్నారు. అందుకోసం మే 11వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు యూపీ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరో స్పేస్ సెంటర్‌ను ప్రారంభించారు. 80 హెక్టార్లలో దీనిని ఏర్పాటు చేశారు. భారత్ క్షిపణి సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా దీనిని ప్రారంభించారు. అంతేకాదు.. మేక్ ఇన్ ఇండియాతోపాటు ఆత్మ నిర్భర్ భారత్ వంటి పథకాలకు మరింత ప్రోత్సహించేందుకు ఇది సహాయ పడుతుందని తెలుస్తుంది. భారత్‌లో బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పెరిగే కొద్ది అయ్యే వ్యయం భారీగా తగ్గనుంది. అలాగే గతంలో వీటికి సంబంధించిన వీడి భాగాలు దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది. దీంతో భారీగా ఖర్చయ్యేది. కానీ బ్రహ్మోస్ క్షిపణులు భారత్‌లోనే తయారు చేసుకోవడంతో.. వాటి విడి భాగాలను సైతం దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదు. ఈ సంస్థను ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా.. వీటిని ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకోనుంది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ సైతం బలోపేతమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. పాకిస్థాన్.. తన పొరుగు దేశమైన భారత్‌పై తన తెంపరితనాన్ని చాటుకుంటుంది. ఈ విషయం ఇప్పటికే పలుమార్లు స్పష్టమైంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని మొత్తం 21 ప్రాంతాల్లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా నిర్వహించిన దాడుల్లో బ్రహ్మోస్ క్షిపణలు క్రియాశీలకంగా వ్యవహరించాయి. బ్రహ్మోస్ క్షిపణుల శక్తి గురించి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తనదైన శైలిలో ఇటీవల స్పందించారు. క్షిపణి దాడుల్లో బ్రహ్మోస్ క్షిపణులు క్రియశీలకంగా వ్యవహరించాయన్నారు. ఈ క్షిపణి శక్తిని మీరు చూడకుంటే.. పాకిస్థాన్ ప్రజలను అడిగి తెలుసుకోడంంటూ ఆయన చమత్కరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా రావల్పిండి సమీపంలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తోపాటు బావల్‌పూర్‌లోని జైషే మహమ్మద్ స్థావరంపై దాడి చేయడంతో.. అవి పూర్తిగా ధ్వంసమైనాయి. ఇక భారత్ అమ్ములపొదిలో బ్రహ్మోస్ అధునిక వర్షన్ ఉంటే.. పాకిస్థాన్ ఇకపై పొరుగుదేశంతో చాలా జాగ్రత్తగా వ్యవహరించడం ఖాయమనే చర్చ జరుగుతోంది.

బ్రహ్మోస్ క్షిపణులు రేంజ్ 290 నుంచి 400 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఇవి 2.8 మాక్ వేగాన్ని కలిగి ఉంటుంది. వీటిని పాకిస్థాన్‌తోపాటు చైనా అంబులపొదిలోని ఆయుధాలు ఆపలేవు. భారత్ వీటిని భూమి ఉపరితలం నుంచి ఉపరితలంపైకి, నౌకలపై నుంచి భూ ఉపరితలంపైకి.. అలాగే గాలిలో సైతం ఇవి దాడి చేస్తాయి. ఈ క్షిపణులు శబ్ద వేగం కంటే మూడు రెట్ల వేగంతో ఈ క్షిపణులు వెళ్తాయి.

## 'తుంగభద్ర'పై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం..



**బళ్లారి(బెంగళూరు)-నవభూమి:** తుంగభద్ర డ్యాంకు గతేడాది కొట్టుకుపోయిన 19వ క్రస్ట్ గేటు స్థానంలో కొత్త గేటును అమర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. టీబీడ్యాంపై కొప్పళ జిల్లా బీజేపీ బృందం బుధవారం పర్యటించింది. ప్రతిపక్ష నాయకుడు దొడ్డగౌడ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బసవరాజ్ కావటూర్, రమేష్, గణేష్, మంజునాథ్, మల్లికార్జున తదితర నాయకులు బృందంలో ఉన్నారు.

దెబ్బతిన్న 19వ క్రస్ట్ గేటు స్థానంలో కొత్త గేటు అమర్చేందుకు రూ.2 కోట్ల వ్యయంతో టెండర్ పిలిచారని, కానీ మళ్లీ రద్దు చేశారన్నారు. ఇక మిగిలిన గేట్లకు ఎప్పుడు టెండర్ పిలుస్తారో.. ఎప్పుడు మరమ్మత్తుచేస్తారో ఆయోమయంగా ఉందని మండిపడ్డారు. డ్యాంకు నీరు వస్తున్న తరుణంలో గేట్లు పటిష్టంగా లేకుంటే నీరు ఎలా నిలుస్తాయని ప్రశ్నించారు. ఇది పూర్తిగా సర్కార్ వైఫల్యమేనన్నారు. పలువురు బీజేపీ నాయకులు డ్యాంను పరిశీలించారు.



## పిల్లలకు అదనపు పోషకాలు అవసరమా

పిల్లలకు సరిపడా పోషకాలు అందాలంటే బహుళ విటమిన్ మాత్రలు వాడడం అవసరమని కొన్ని కంపెనీలు ప్రకటనలతో ఉదరకొడుతూ ఉంటాయి. అయితే ఆ మాత్రలు పిల్లలకు అవసరమా? దీని గురించి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..
విటమిన్ ఎ, బి- కాంప్లెక్స్, సి, డి, ఇ, కె, ఐరన్, జింక్, అయోడిన్, క్యాల్షియం మాత్రలు, గమ్మీలు, ద్రావణాల రూపంలో అందుబాటులో ఉంటాయి. సాధారణంగా వీటిని పోషకాల లోపం ఉంటేనే వాడతారు. అయితే ఇటీవల చాలా బ్రాండ్లు తమ మల్టీవిటమిన్ సప్లిమెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయనీ, మెదడును చురుగ్గా ఉంచుతాయనీ, పిల్లలకు శక్తినిస్తాయనీ ప్రచారం చేసుకుంటున్నాయి. అయితే పిల్లలకు ఇలాంటి సప్లిమెంట్లకు బదులుగా, ఆహారం ద్వారానే సరిపడా పోషకాలు అందేలా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, తృణధాన్యాలు.. వాటి ద్వారా శరీరం పోషకాలను బాగా గ్రహించుకోలదని సలహా ఇస్తున్నారు. అయితే సమతుల్య ఆహారం తినని పిల్లలు, శాకాహార పిల్లలు, దీర్ఘకాలిక రుగ్మతలు, అనారోగ్య సమస్యలు, జీర్ణకోశ వ్యాధుల బారిన పిల్లల్లో కొన్ని పోషకాల లోపం ఉండొచ్చు. అలాంటి వారికి వైద్యుల సలహా మేరకు అవసరమైన విటమిన్ సప్లిమెంట్లను అందించాలి. మల్టీవిటమిన్ సప్లిమెంట్లు శరీరానికి పోషకాలను అందిస్తాయి. అయితే వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లల్లో అధిక పోషకాలు మరింత హాని చేస్తాయి. కొవ్వులో కరిగే ఎ, డి, ఇ, కె విటమిన్లు శరీరంలో పేరుకుపోయి విషంగా మారతాయి. దీనివల్ల వికారం, తలనొప్పి, అలసటతో పాటు కొన్నిసార్లు అవయవాలు కూడా దెబ్బతింటాయి.



# మునగ - మహౌషధాల మాలిక



మానవజాతి మనుగడలో ఆరోగ్యం, అనారోగ్యం రెండూ ఉంటాయి. ఒకరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారంటే గొప్ప అదృష్టవంతులే. అని గమనించాలి. నాగరికతతో పాటు వ్యాధుల ప్రభావాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వ్యాధుల పెరుగుదలకు కారణం అవగాహనలేమి కూడా! మన దేశంలో సాంప్రదాయానుసారం ఆయుర్వేదం, సిద్ధ వైద్యం ఈ రెండు విధానాలు చాలా విలువైనవి. దక్షిణ భారతదేశంలో సిద్ధ వైద్యం అనేది ఒకనాడు అగ్రభాగాన ఉండేది. కానీ అలక్ష్యం చేయడం వలన నేడు మరుగున పడిపోయింది. సిద్ధ వైద్యం చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకనగా సిద్ధ వైద్యమే ప్రకృతి వైద్యం కొన్నిసార్లు మనం స్వీకరించే ఆయా ఆహార పదార్థాలే కొన్నిసార్లు అమృతంగానూ మరికొన్నిసార్లు విషంగాను మారవచ్చు. సాంప్రదాయానికి మూలమైన మనదేశంలో మనం రోజు తీసుకునే ఆహార పదార్థాలు ఎటువంటి ఔషధ గుణాలు కలిగి ఉన్నాయో విధిగా తెలుసుకోవాలి. నా పరిధి మేర ఒక్కోదాని గూర్చి నేను వివరించే ప్రయత్నం చేస్తాను. దక్షిణ భారతదేశంలో దాదాపు ప్రతి ఇంటి పెరట్లో మునగ చెట్టును గమనించవచ్చు. కొందరు దీనిని కూర కోసమే అన్నట్లు భావిస్తారు. కానీ మునగలో అనేకమైన చక్కని ఔషధ గుణాలు ఉన్నాయి. విశిష్టమైన మునగ గూర్చి కొంత తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం!

మునగాకునకు తనకంటూ కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ప్రతి వారం రెండుసార్లు మునగాకును ఆహారంలో చేర్చుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. వాటి గురించి క్లుప్తంగా:

శరీరంలోని వేడిని క్రమబద్ధీకరిస్తుంది.
మలబద్ధకాన్ని నివారిస్తుంది.
నోటి దుర్వాసనను అరికడుతుంది.
ముక్కుదిబ్బడాన్ని తగ్గిస్తుంది.
జలుబును నివారిస్తుంది.
శ్వాస క్రియను క్రమంలో ఉంచుతూ, కఫాన్ని హరిస్తుంది.
గాలి ద్వారా కంటికి కనిపించని, శరీరంలో చేరే విషయక్రిములను హరించివేస్తుంది.
మధుమేహాన్ని అదుపులో ఉంచే ప్రయత్నం చేస్తుంది.
కఫాన్ని తగ్గించేలా బ్రహ్మాండంగా పనిచేస్తుంది.
మునగాకును ఆహారంలో చేర్చుకోవడం వలన కఫం మధుమేహం కంట్రోల్లో ఉంటుంది.
రక్తవాతం అనే రక్తపు పోటుకు మునగాకు బ్రహ్మాండంగా పనిచేస్తుంది. ఎలాగంటే కొంత మునగాకును తీసుకుని దానిలో నాలుగు గ్రాముల మిరియాల పొడిని కలిపి, కావాల్సినంత ఉప్పు చేర్చి, ఉడికించి రసంగా మల్చి రోజు కొంత స్వీకరిస్తే రక్తపోటు తగ్గిపోతుంది. ఈ రసంతో పాటు వెల్లుల్లిపాయలు దంచి వేసుకుంటే గ్యాస్ట్రిక్ ఇబ్బందులు ఉంటే తొలగిపోతాయి.
ఇవన్నీ మునగాకుతో గల ప్రయోజనాలు. కేవలం మునగాకు మాత్రమే కాదు, మునగ పువ్వుకూ ఔషధ గుణాలు ఉన్నాయి.
మునగ పువ్వును ఆయా పప్పులతో కలిపి స్వీకరిస్తే రుచిని కలిగించడంతో పాటు కళ్ళకు చలువ చేస్తుంది.
గాత్రం క్రమబద్ధీకరించబడుతుంది.
పొట్టలో ఉండే ప్రేవుల బలహీనత పోగొడుతుంది. మునగ పువ్వును స్వీకరించే పద్ధతుల్లో క్రమంగా తీసుకుంటే మూత్రకోశంలో ఏర్పడే రాళ్ళు సైతం క్రమంగా కరిగిపోతుంటాయి.



కాళ్లు చేతుల వాపులకు, నొప్పులకు సైతం మునగ పువ్వు పనిచేస్తుంది. కొంత మునగ పువ్వు, సరిపడా మంచినీరు కలిపి సన్నటి సెగలో కాషాయం కాచి దించి వడగట్టుకుని వేయించిన నూనె ఎలిగారం పొడిలో చిటికెడు తీసి ఉదయం సాయంత్రం కొద్ది కొద్దిగా తీసుకోవడం వలన అనేక ప్రయోజనాలను గమనించవచ్చు.
కేవలం మునగాకు, మునగ పువ్వే కాదు, మునగ పిందెలకు కూడా ఔషధ గుణాలు ఉన్నాయి. చక్కని పత్యానికి పని చేస్తూ ఆకలిని పుట్టిస్తుంది. ముఖా:నికి అందాన్ని ఇస్తుంది. ఇక మునగ కాయల గూర్చి వివరిస్తే: బలవర్ధకమైన ఆహారంగా ఉంటుంది. అనేక వ్యాధులను అరికడుతుంది. బలాన్ని కలిగిస్తుంది. కేవలం మునగాకు, మునగ పువ్వు, మునగ కాయల వల్లనే ప్రయోజనాలు లేవు, మునగ బెరడుకు సైతం ఔషధ గుణాలు ఉన్నాయి. మునగ బెరడును కాటుకలాగా నూరుకొని, పండి పగలని గడ్డల మీద, వాపుల మీద పూసినా లేదా పైన పెట్టి కట్టినా బాధలో ఉపశమనం లభిస్తుంది. విషపు క్రిముల కాటుకు మునగ బెరడు రసాన్ని అప్లై చేస్తే విష ప్రభావం విరిగిపోతుంది. క్లుప్తంగా, మునగాకు, మునగ పువ్వు, మునగ బెరడు, మునగ కాయలు మాత్రం కాదు చివరికి మునగ జిగురుకు సైతం ఔషధగుణాలున్నాయి. మరీ ముఖ్యంగా మునగలో ఇనుము, శక్తి, తామ్రశక్తి, సున్నంశక్తి, సమృద్ధిగా లభిస్తుంటాయి. దేవుని సృష్టి అయిన ప్రకృతిలో మానవ జాతికి ప్రసాదించిన గొప్ప వరప్రసాదం మునగ అనటంలో ఏమాత్రం సందేహం లేదు. కనుక మునగకు ఉన్న ఔషధ గుణాల ప్రత్యేకతల దృష్ట్యా ప్రతివారు ఆయా రీతుల్లో స్వీకరిస్తే సహజ సిద్ధంగా ఆరోగ్యం లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకంలో మునగ ఉత్పత్తులను క్రమంగా అందిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి. దయతో గమనించి కనుక మునగ వలన కలిగే ప్రయోజనాలను గూర్చి మరింతగా తెలుసుకుంటూ సేద్యం చేయడం, ఉపయోగించడం చాలా చాలా ఉపయుక్తం. ఈ మేరకు కొందరు ప్రోత్సాహక రైతులు మునగ సేద్యాన్ని ప్రోత్సహించడం, కొందరు అధికారులు, కలెక్టర్లు సైతం మునగ ప్రాముఖ్యత నెరిగి తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మునగ ఔషధాలకు తల్లి వంటిది.

**డాక్టర్ ఎం ప్రభుదయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ**
**జీవిత సభ్యుడు - ఐఏటిఈ**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం**

# భార్యకు ఎక్కడ పుట్టుమచ్చ ఉంటే భర్తకు కలిసి వస్తుందో తెలుసా?



స్త్రీలకు కొన్ని స్థానాల్లో పుట్టుమచ్చలు ఉండట వలన తన భర్త ధనవంతుడు అవుతాడంట. అమ్మాయికి ఎక్కడ పుట్టు మచ్చ ఉంటే అందృష్టమో ఇప్పుడు మనం తెలుసుకుందాం. మహిళలకు కుడి బొమ్మపై పుట్టు మచ్చ ఉంటే, ఆ అమ్మాయిని చేసుకునే వ్యక్తి చాలా అదృష్టవంతుడంట. అంతే కాకుండా వారి జీవితం చాలా ఆనందంగా ఉంటుందంట.
స్త్రీలకు కొన్ని స్థానాల్లో పుట్టుమచ్చలు ఉండట వలన తన భర్త ధనవంతుడు అవుతాడంట. అమ్మాయికి ఎక్కడ పుట్టు మచ్చ ఉంటే అందృష్టమో ఇప్పుడు మనం తెలుసుకుందాం.మహిళలకు కుడి బొమ్మపై పుట్టు మచ్చ ఉంటే, ఆ అమ్మాయిని చేసుకునే వ్యక్తి చాలా అదృష్టవంతుడంట. అంతే కాకుండా వారి జీవితం చాలా ఆనందంగా ఉంటుందంట.



అదే విధంగా స్త్రీకి కుడి చెంప పై పుట్టమచ్చ ఉంటే ఆ వ్యక్తి చాలా ధనవంతుడు అవతాడంట. అంతే కాకుండా ఆ వ్యక్తి ఎలాంటి కష్టాలు రాకుండా ఉంటాయంట.అలాగే చెంప పై పుట్టుమచ్చ ఉన్న స్త్రీ, ఆ వ్యక్తికి ధనవంతుడైన భర్త లభిస్తాడంట. అంతే కాకుండా ఆ మహిళ జీవితం ఆనందంగా, ఎప్పుడూ సంతోషంగా సాగిపోతూ ఉంటుందంట.
అదే విధంగా స్త్రీకి కుడి చెంప పై పుట్టమచ్చ ఉంటే ఆ వ్యక్తి చాలా ధనవంతుడు అవతాడంట. అంతే కాకుండా ఆ వ్యక్తి ఎలాంటి కష్టాలు రాకుండా ఉంటాయంట.అలాగే చెంప పై పుట్టుమచ్చ ఉన్న స్త్రీ, ఆ వ్యక్తికి ధనవంతుడైన భర్త లభిస్తాడంట. అంతే కాకుండా ఆ మహిళ జీవితం ఆనందంగా, ఎప్పుడూ సంతోషంగా సాగిపోతూ ఉంటుందంట.
కుడి చేయి మీద పుట్టు మచ్చ ఉన్న స్త్రీకి ఆ వ్యక్తి భర్త చాలా ధనవంతుడు అవుతాడంట. అంతే కాకుండా ఆ స్త్రీ అడుగు పెట్టినప్పటి నుంచి ఎప్పుడూ



ఇంట్లో డబ్బుకు లోటే ఉండదంటున్నారు పండితులు. మహిళకు కుడిముక్కు పక్కన పుట్టు మచ్చ ఉంటే ఆ స్త్రీ భర్తకు చాలా కలిసి వస్తుందంట. వారి జీవితంలో సంతోషానికి లోటే ఉండదు అంటున్నారు పుట్టుమచ్చ శాస్త్ర నిపుణులు.
కుడి చేయి మీద పుట్టు మచ్చ ఉన్న స్త్రీకి ఆ వ్యక్తి భర్త చాలా ధనవంతుడు అవుతాడంట. అంతే కాకుండా ఆ స్త్రీ అడుగు పెట్టినప్పటి నుంచి ఎప్పుడూ ఇంట్లో డబ్బుకు లోటే ఉండదంటున్నారు పండితులు. మహిళకు కుడిముక్కు పక్కన పుట్టు మచ్చ ఉంటే ఆ స్త్రీ భర్తకు చాలా కలిసి వస్తుందంట. వారి జీవితంలో సంతోషానికి లోటే ఉండదు అంటున్నారు పుట్టుమచ్చ శాస్త్ర నిపుణులు.
అంతే కాకుండా ఏ మహిళకైతే గడ్డంపై పుట్టు మచ్చ ఉంటుందో ఆమె చాలా అదృష్ట వంతురాలు అవ్వడమే కాకుండా, తన భర్తను కూడ అదృష్ట వంతున్ని చేస్తుందంట. వీరికి అసలు ఆర్థిక సమస్యలు అనేవే ఉండవు అంటున్నారు పుట్టుమచ్చల శాస్త్ర నిపుణులు.
అంతే కాకుండా ఏ మహిళకైతే గడ్డంపై పుట్టు మచ్చ ఉంటుందో ఆమె చాలా అదృష్ట వంతురాలు అవ్వడమే కాకుండా, తన భర్తను కూడ అదృష్ట వంతున్ని చేస్తుందంట. వీరికి అసలు ఆర్థిక సమస్యలు అనేవే ఉండవు అంటున్నారు పుట్టుమచ్చల శాస్త్ర నిపుణులు.
అంతే కాకుండా ఏ అమ్మాయికి అయితే ముక్కుపై పుట్టుమచ్చ ఉంటుందో, ఆమెను చేసుకునే భర్తకు ఏ పని చేసినా కలిసి వస్తుందంట.వీరు ఎప్పుడూ ఆనందంగా గడుపుతారంట
అంతే కాకుండా ఏ అమ్మాయికి అయితే ముక్కుపై పుట్టుమచ్చ ఉంటుందో, ఆమెను చేసుకునే భర్తకు ఏ పని చేసినా కలిసి వస్తుందంట.వీరు ఎప్పుడూ ఆనందంగా గడుపుతారంట.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్.. ఏది బెస్ట్?



ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్స్టన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం.
ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్స్టన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది.
అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన
ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు.మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు.
చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# ఇస్మార్ట్‌గా మెరిసిపోదాం.

ఆధునిక యుగంలో అన్నింటా సాంకేతికత రాజ్యమేలుతున్నది. పొద్దున నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు డిజిటల్ దునియాలోనే విహరిస్తున్నాం. ఇప్పుడు నగధగల్లోనూ సాంకేతికత ఒదిగిపోతున్నది. స్మార్ట్‌ఫోన్లు మొదలుకుని స్మార్ట్‌వాచ్‌లు, బ్రేస్‌లెట్లు, ఉంగరాలు.. ఒక్కటేమిటి ప్రతి ఆభరణాన్నీ స్మార్ట్‌గా మార్చేస్తున్నారు తయారీదారులు. ఈ స్మార్ట్ జువెలరీ అలంకరణతోపాటు ఆత్మరక్షణలోనూ సహాయపడుతుండటంతో వీటికి మంచి ఆదరణ లభిస్తున్నది. ఆధునిక అతివల అలంకరణలో భాగంగా మారిన ఇస్మార్ట్ ఆభరణాల సంగతులే ఇవి..
స్మార్ట్ ఆభరణాలు అలంకరణతోపాటు ఆరోగ్యం గురించి తెలుసుకోవడంలోనూ, ఆత్మరక్షణలోనూ కీలకపాత్ర పోషిస్తున్నాయి. చెవిపోగులుగా అమరిపోయే థర్మామీటర్లు, కావలసిన సమాచారాన్ని కళ్లముందు ఉంచే గాగుల్స్, ప్రేమికుల గుండెచప్పుడు వినే లవ్ లాకెట్, పీరియడ్స్ సమయంలో మహిళల మూడ్‌స్వింగ్స్‌ని అర్థం చేసుకునే స్మార్ట్ రింగ్స్%ై% ఇలా చెప్పుకొంటూపోతే సాంకేతికత మేళవించిన ఆభరణాలు లెక్కలేనన్ని మార్కెట్లోకి వచ్చేశాయి.





అంతేకాదు ఆత్మరక్షణలోనూ సాంకేతిక ఆభరణాలు పైచేయి సాధిస్తున్నాయి. ఎల్‌ఈడీ లైటింగ్ రింగ్స్, అలారమ్ బ్రేస్‌లెట్స్, చిన్నపిల్లలు తప్పిపోకుండా సెన్సర్‌లు జోడించిన ఆభరణాలు.. ఇలా మేనిపై మెరిసి పోతూనే, ఆత్మరక్షణ అందిస్తున్నాయివి.
అమెరికా విశ్వవిద్యాలయానికి చెందిన షిర్లీ, జుయే, యుజియా అనే ముగ్గురు విద్యార్థులు శరీర ఉష్ణోగ్రతను తెలుసుకోవడానికి ఉపయోగపడే థర్మామీటర్‌ను జోడించిన చెవిపోగుల్ని తయారుచేశారు. డ్యూయల్ సెన్సర్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ యాంటెనాతో తయారైన ఈ చెవిపోగు బ్యాటరీలతో పనిచేస్తుంది. దీనిని ధరించిన వ్యక్తి శరీర ఉష్ణోగ్రతతో పాటు, పరిసరాల ఉష్ణోగ్రతలను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్ చేసి, మొబైల్‌కు సమాచారం ఇస్తుంది.
అంతేకాదు అమ్మాయిలకు ప్రతినెలా వచ్చే పీరియడ్స్‌లో విపరీతమైన కడుపునొప్పితోపాటు, మూడ్‌స్వింగ్స్ కుదురుగా ఉండనివ్వవు. 'ఫెమ్‌టెక్ బీబీ రింగ్' ఈ మూడ్‌స్వింగ్స్ నుంచి మిమ్మల్ని బయటపడేస్తుంది. ఇదొక స్మార్ట్ రింగ్, సాధారణ హెల్త్ ట్రాకర్ మాదిరిగానే ఇందులోనూ, వివిధ సెన్సర్లతోపాటు, ఎమోషన్స్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. పీరియడ్స్ సమయంలో దీనిని ధరిస్తే ప్రతినెలా భావోద్వేగాల్లో వచ్చే మార్పులను పరిశీలించి సమాచారం ఇస్తుంది. రీచార్జబుల్ బ్యాటరీతో పనిచేసే దీనిని, మొబైల్‌కు కనెక్ట్ చేసుకొని వాడుకోవచ్చు.



ఇక ప్రేమికులకు బాగా నచ్చే లవ్ లాకెట్లు కూడా స్మార్ట్‌గా మారిపోయాయి. దీనిని ధరించిన వారు తమ గుండె చప్పుడును తమ ప్రియమైన వ్యక్తితో పంచుకోవచ్చు. లాకెట్‌లో ఉండే బటన్‌ను నొక్కినప్పుడు, మీరు ప్రియుడి ఫోన్‌కి మీ గుండె చప్పుడు చేరిపోతుంది. ఇక స్మార్ట్ రింగ్స్ ఆధునిక ఫ్యాషన్‌లో భాగంగా మారిపోయాయి. ఇవి చూడటానికి సాధారణ ఉంగరాల వలే కనిపిస్తాయి, కానీ లోపల అధునాతన సెన్సర్లు, చిప్‌లు ఉంటాయి. వీటిని ఉపయోగించి రోజువారీ కదలికలు, క్యాలరీల ఖర్చు, నడక దూరాన్ని ట్రాక్ చేయవచ్చు. ఈ స్మార్ట్ ఆభరణాలు బంగారం, వెండి, రోజ్ గోల్డ్ ఫినిష్‌లలో లభిస్తున్నాయి. సంప్రదాయ ఆభరణాలకు ఏమాత్రం తీసిపోవు. ఎల్‌ఈడీ ఆభరణాల్లో చిన్న లైట్లు ఒదిగి ఉంటాయి. ఇవి ఆభరణానికి గ్లో ఎఫెక్ట్ ఇస్తాయి. నెక్లెస్‌లు, బ్రాస్‌లెట్‌లు, ఇయర్‌రింగ్స్ రూపంలో ఇవి లభిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం మీరూ స్మార్ట్ ఆభరణాలను అలంకరించుకుని మెరిసిపోండి!

# డార్క్ చాక్లెట్‌తో బీపీకి చెక్

యూకే యూనివర్సిటీ ఆఫ్ సర్రే పరిశోధకులు తాజాగా చేపట్టిన ఒక అధ్యయనంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. డార్క్ చాక్లెట్, ద్రాక్ష, యాపిల్, టీలను రోజూ తీసుకుంటే అధిక రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని యూరోపియన్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఆ అధ్యయనంలో వెల్లడైంది. ఫ్లేవనాయిడ్ సమ్మేళనాలు రక్తపోటును నియంత్రిస్తాయనీ, గుండె ఆరోగ్యంలో ముఖ్య పాత్ర పోషించే రక్తనాళాల లోపలి సన్నని పొర ఎండోథీలియం పనితీరును మెరుగుపరుస్తాయనీ పరిశోధకులు అధ్యయనంలో కనుగొన్నారు. కోకో, బ్లాక్ టీ, గ్రీన్ టీ, యాపిల్స్, బెర్రీలు, ద్రాక్షలు వంటి వాటిలో ఫ్లేవనాయిడ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అందుకే ఈ ఆహార పదార్థాలను కొద్దిమొత్తంలో రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అయితే ఈ ఆహార పదార్థాలు వైద్యులు సూచించే మందులకు ప్రత్యామ్నాయం కాదని కూడా వారు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 128 కోట్ల మంది ప్రజలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. అధిక రక్తపోటు... గుండెపోటు,
గుండె వైఫల్యం, మూత్రపిండాల వ్యాధులు లాంటి ప్రాణాంతక సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి రక్తపోటును నియంత్రించే మందులు వాడుకోవడంతో పాటు, సమతులాహారం తీసుకుంటూ, శారీరకంగా చురుగ్గా ఉంటూ, ధూమపానం, మద్యపానాలకు దూరంగా ఉండాలి.





నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ గురువారం 28 । మే । 2025

## టీసీఎస్ సీఈవో కే శ్రీనివాసన్ ఏడాది జీతం 26.52 కోట్లు



**ముంబై-నవభూమి:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సీఈవో( కే శ్రీనివాసన్ ఈ యేడాది జీతం కింద 26.52 కోట్లు ఆర్జించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వార్షిక ఆదాయం 4.6 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2025 మార్చి వార్షిక ఏడాది వరకు 26.52 కోట్లు జీతం పొందినట్లు కంపెనీ తన వార్షిక నివేదికలో పేర్కొన్నది. గత ఏడాది 25.35 కోట్లు ఆర్జించారు. గత ఏడాది నెల జీతం 1.27 కోట్లు ఉండగా, తాజాగా ఆ జీతాన్ని 1.39 కోట్లకు పెంచారు. బెనిఫిట్స్, అలవెన్స్ రూపంలో 2.12 కోట్లు శ్రీనివాసన్ ఆర్జించారు. కమీషన్ రూపంలో 23 కోట్లు వచ్చినట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ కంపెనీ గత ఏడాది ఉద్యోగుల జీతాలను పెంచింది. 4.5 శాతం నుంచి 7 శాతానికి పెంపు జరిగింది.టాప్ పర్ఫార్మర్లకు డబుల్ డిజిట్ సంఖ్యలో జీతాన్ని పెంచేవారు. ఇతర దేశాల్లో పనిచేస్తున్న టీసీఎస్ ఉద్యోగులకు 1.5 శాతం నుంచి 6 శాతం వరకు హైక్ ఇచ్చారు.

## జియో ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరణ.. ఇవీ ప్రత్యేకతలు..!



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో పట్టణ రవాణా వ్యవస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దాంతో ఎలక్ట్రిక్ వాహనాలు కూడా అంతే వేగంతో రోడ్లపైకి వస్తున్నాయి. ప్రతిరోజూ అనేక బ్రాండ్లు తమ వాహనాలకు వివిధ నూతన సాంకేతిక హంగులను అద్దుతూ మార్కెట్లలోకి విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 'జియో ఎలక్ట్రిక్ స్కూటర్ 2025' ఆవిష్కరణ జరిగింది. ఈ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్రత్యేకతలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..పట్టణాల్లో రోజువారీగా తక్కువ దూరాలకు వినియోగించడానికి, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఉపయోగించడానికి ఈ ఈవీని ప్రత్యేకంగా రూపొందించారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా సింపుల్‌గా ఉండేలా, మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో బ్యాగులు, ఇతర లగేజీని పెట్టుకోవడానికి అనువుగా రూపొందించిన విశాలమైన ఫ్లాట్ ఫుట్‌బోర్డ్ ఉంది.దూర ప్రయాణాలు చేసినప్పుడు వాహనాన్ని నడుపుతున్న వ్యక్తికి, వెనుక కూర్చున్న వ్యక్తికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ ఈ-స్కూటర్ కుషన్డ్ సీటును రూపొందించారు. దేశంలోని గుంతల రోడ్లపై కూడా సునాయాసంగా పరుగు తీసేలా దీనికి 12-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. ఈ స్కూటర్ 4 హబ్ మోటారుతో పనిచేస్తుంది. ఇది 110 తక్షణ టార్క్‌ను అందించగలదు. సిటీ ట్రాఫిక్‌లో సహజంగా అనిపించేలా ఈ స్కూటర్ రూపకల్పన జరిగింది.ఈ జియో ఈ స్కూటర్ మూడు రైడ్ మోడ్‌లతో వచ్చింది. అందులో మొదటిది ఎకో మోడ్, రెండోది సిటీ మోడ్, మూడోది స్పోర్ట్ మోడ్. ఎకో మోడ్ వాహనంలోని బ్యాటరీ లైఫ్ ఎక్కువగా ఉంటుంది. సిటీ మోడ్ వాహనం నగరంలో రోజువారీ ప్రయాణాలకు అనువైనది. ఇక స్పోర్ట్ మోడ్ వాహనం అధిక వేగంతో హైవేలపై పరుగులు తీసేందుకు అనువైనది. దీనిలోని పునరుత్పాదక బ్రేకింగ్ సిస్టమ్ బ్యాటరీకి శక్తిని తిరిగి అందిస్తుంది.ఈ వాహనంలో 3.2 %ఎౌష్ట్ర% లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒక్కసారి చార్జిచేస్తే దాదాపుగా 80 నుంచి 100 కి.మీ వరకు వెళ్తుంది. దీనిలోని హైబ్రిడ్ ఛార్జింగ్ మోడల్ ఇంట్లో చార్జింగ్ పెట్టుకోవడానికి, లేదంటే ప్రత్యేక చార్జింగ్ స్టేషన్లలో బ్యాటరీలను మార్చుకోవడానికి అనువుగా ఉంటుంది. బ్యాటరీ దుమ్ముకు, నీళ్లకు ప్రభావితం కాకుండా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారు.పెట్రోల్ మోడళ్ల కంటే ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ నిర్వహణ ఖర్చు ఐదు రెట్లు చౌకగా ఉంటుంది. ఆయిల్ ఛేంజ్, స్పార్క్ ప్లగ్ భర్తీ లాంటి ఖర్చులు ఉండవు. దీన్ని రోజువారీ ప్రయాణాలు చేసేవారికి, టెక్నాలజీపై అవగాహన ఉన్న కస్టమర్లకు, విద్యార్థులకు, ఇప్పటికే ఒక వాహనం ఉండి రెండో వాహనం కొనుగోలు కోసం చూస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని దీన్ని రూపొందించారు.ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.70 వేల నుంచి 80 వేల మధ్య ఉండవచ్చని అంచనా. అయితే ఇది హై-స్పీడ్‌లో వెళ్లాలనుకునే రైడర్‌లకు, ఒకసారి ఛార్జింగ్‌తో 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాలనుకునే వారికి అనువైనది కాదని చెప్పవచ్చు.

## ఐటీ రిటర్నుల గడువు పెంపు
## సెప్టెంబర్ 15 వరకు పెంచిన సీబీడీటీ




**న్యూఢిల్లీ-నవభూమి:**ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ శుభవార్తను అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ చెల్లింపులు గడువును సెప్టెంబర్ 15 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో అసెస్‌మెంట్ ఏడాది (ఏవై) 2025-26కిగాను జూలై 31 వరకు ఉన్న గడువును మరో నెలన్నర పెంచినట్టు అయింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐటీఆర్‌లో మార్పులు చోటు చేసుకోవడం, యుటిలిటీ వ్యవస్థ అమలుకు అవసరమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న సీబీడీటీ ఐటీ గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి ఐటీ శాఖ నిరంతరంగా కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగానే ఐటీ ఫామ్‌లో పలు మార్పులు చేసింది. ఈ నోటిఫై చేసిన ఐటీ ఫామ్‌తో చెల్లింపుదారులు సులభతరంగా, పారదర్శకతను పెంచడం, ఖచ్చితమైన సమాచారం అందించాలనే ఉద్దేశంతో సీబీడీటీ పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం కావడమే ఇందుకు కారణమని తెలిపింది. '2025-26 మదింపు సంవత్సరానికిగాను నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడానికి సమయం పట్టింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం ఈ గడువును పెంచినట్టు ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొంది.

**రూ.50 లక్షల లోపు ఆదాయం..**

రూ.50 లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తిగత, హెచ్‌యూఎఫ్‌లు ఫామ్-1, 4తో ఐటీ రిటర్నులు దాఖలు చేయాల్సివుంటుంది. ప్రస్తుతం ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు పొందిన సంస్థలు అటువంటి ఆదాయాన్ని ఐటీఆర్ 1, 4 ఫామ్‌లో చూపించుకోవచ్చును. గతంలో వీరు ఐటీఆర్-2ను దాఖలు చేయాల్సివుండేది. దీంతోపాటు 80సీ, 80జీజీ, ఇతర సెక్షన్ల కింద డిడక్షన్ క్లెయింకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది.సాధారణంగా, ఐటీఆర్ ఫామ్‌లను ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నోటిఫై చేస్తుండగా, ఈసారి మాత్రం నూతన ఆదాయ పన్ను చట్టం ప్రవేశపెట్టడంతో ఆలస్యమైందని, దీంతో ఐటీ ఫామ్‌లలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని సీబీడీటీ వర్గాలు పేర్కొన్నాయి.

## 13 శాతం పెరిగిన ఎన్‌ఎండీసీ లాభం

**హైదరాబాద్-నవభూమి:**ప్రభుత్వ రంగంలోని ఎన్‌ఎండీసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.23,668 కోట్ల టర్నోవర్‌పై రూ.6,693 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టర్నోవర్ 11 శాతం, నికర లాభం 13 శాతం పెరిగాయి. మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలోనూ కంపెనీ రూ.7,444 కోట్ల టర్నోవర్‌పై రూ.1,496 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే టర్నోవర్ ఎనిమిది శాతం పెరిగినా, నికర లాభం నామమాత్రంగా రెండు శాతం మాత్రమే పెరిగింది. అయినా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు ఒక్కో షేరుపై రూపాయి చొప్పున తుది డివిడెండ్‌గా చెల్లించాలని ఎన్‌ఎండీసీ బోర్డు సిఫారసు చేసింది. ఇంతకు ముందు చెల్లించిన రూ.2.3 మధ్యంతర డివిడెండ్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ ఒక్కో షేరుపై రూ.3.3 చొప్పున డివిడెండ్ చెల్లించినట్టవుతుంది. రూపాయి ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై ఇది 330 శాతానికి సమానం.

# చైనాను అధిగమించిన భారత్



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ టెక్ దిగ్గజం యాపిల్.. తన ఐఫోన్ ఉత్పత్తి వ్యూహాన్ని సమూలంగా మార్చుకుంటోంది. ఒకప్పుడు చైనాకు మాత్రమే పరిమితమైన ఐఫోన్ తయారీ, ఇప్పుడు శరవేగంగా భారత్‌కు మళ్లుతోంది. దీని ఫలితంగా, ఏప్రిల్ 2025లో భారతదేశం నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు ఏకంగా 76 శాతం శాతం పెరిగాయి. మార్కెట్ పరిశోధన సంస్థ అంచనాల ప్రకారం, ఈ ఒక్క నెలలోనే భారత్.. ఐఫోన్ సరఫరాలో చైనాను వెనక్కి నెట్టి కొత్త చరిత్ర సృష్టించింది. భారతదేశానికి ఇది కేవలం ఒక ఘనత మాత్రమే కాదు.. ప్రపంచ తయారీ రంగంలో భారత్ స్థానాన్ని బలోపేతం చేసే అద్భుతమైన పరిణామం అని చెప్పొచ్చు.

**చైనాకు షాక్.. భారత్‌కు జోష్..**

ఏప్రిల్ 2025లో భారత్‌లో తయారైన దాదాపు 3 మిలియన్ల ఐఫోన్‌లు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. ఇది చైనా షిప్‌మెంట్‌లతో పోలిస్తే చాలా ఎక్కువ. గతంలో ఐఫోన్ ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా ఉన్న చైనా నుంచి కేవలం 9,00,000 యూనిట్లు మాత్రమే ఎగుమతి కాగా, అక్కడ 76 శాతం పతనం కనిపించింది. %జచీదీజ% రిపోర్ట్ ప్రకారం, అమెరికా మార్కెట్‌కు ఐఫోన్లను సరఫరా చేయడంలో.. భారత్ చైనాను అధిగమించడం ఇదే మొదటిసారి. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని యాపిల్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. ఇప్పుడు అది ఆచరణలోకి వస్తోంది.

**ట్రంప్ టారిఫ్‌లు.. ప్లాన్ మార్చిన యాపిల్..**

ఈ మార్పునకు ఎన్నో కారణాలున్నాయి. యాపిల్ తన తయారీ కేంద్రాన్ని విస్తరించడానికి దీర్ఘకాలంగా చేస్తున్న ప్రయత్నాలు ఇందులో కీలక పాత్ర పోషించాయి. ఈ వ్యూహం కోవిడ్ మహమ్మారి సమయంలోనే ప్రారంభమైంది. అయితే అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. తిరిగి పగ్గాలు చేపట్టే అవకాశం, ఆయన కొత్త వాణిజ్య విధానాలు, ముఖ్యంగా ఏప్రిల్ 2న ప్రారంభించిన "పరస్పర టారిఫ్" విధానం దీనికి మరింత ఊపునిచ్చింది. ఈ విధానం చైనా నుంచి దిగుమతి అయ్యే ఐఫోన్‌లపై 30 శాతం భారీ సుంకాన్ని విధించగా, భారతదేశం సహా ఇతర దేశాల నుంచి దిగుమతి అయ్యే వాటికి కేవలం 10 శాతం సుంకం మాత్రమే వర్తిస్తుంది. ఇది యాపిల్ ఖర్చుల్ని ఆదా చేస్తోంది.ఏప్రిల్ 11న.. వినియోగదారుల ఎలక్ట్రానిక్స్‌కు ట్రంప్.. టారిఫ్ మినహాయింపు ప్రకటించినప్పటికీ, యాపిల్ తమ ప్రణాళికను మార్చుకోలేదు. జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే చాలా ఐఫోన్‌లు భారతదేశంలోనే తయారవుతాయని స్వయంగా యాపిల్ సీఈఓ టిమ్ కుక్ మే నెలలో ధ్రువీకరించారు. మళ్లీ ఇక్కడ ట్రంప్ జోక్యం చేసుకున్నారు. భారత్‌లో ఉత్పత్తి అయ్యే ఐఫోన్లు.. అమెరికాలో విక్రయిస్తే 25 శాతం సుంకాల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని మళ్లీ టిమ్ కుక్‌ను హెచ్చరించారు. భారత్‌లో యాపిల్ ప్లాంట్ల తయారీని మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న ట్రంప్.. అమెరికాలోనే ఐఫోన్లు తయారు చేయాలని పట్టుబడుతున్నారు.

# ఏపీ ప్రభుత్వం నుంచి భారీ ఆర్డర్



**న్యూఢిల్లీ-నవభూమి:**మల్టీబ్యాగర్ రైల్వే స్టాక్ రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి భారీ ఆర్డర్ లభించడంతో కంపెనీ షేర్లు దూసుకుపోతున్నాయి. మే నెలలో ఇప్పటికే 30 శాతానికిపైగా లాభపడిన ఈ స్టాక్, బుధవారం కూడా ఇంట్రాడేలో 5 శాతానికిపైగా దూసుకెళ్లి ఇన్వెస్టర్లలో ఉత్సాహం నింపింది. ఈ తాజా ఆర్డర్, రైల్‌టెల్ ఇటీవలి బలమైన నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు తోడు, కంపెనీ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను, రైల్వేయేతర ఆదాయ మార్గాలను మరింత బలోపేతం చేయనుంది. కిందటి సెషన్‌లో రూ. 387.65 వద్ద ముగిసిన స్టాక్ ధర ఇంట్రాడేలో బుధవారం రోజు ఒక దశలో 5 శాతానికిపైగా పెరిగి రూ. 408 వద్ద గరిష్టాన్ని తాకింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో మధ్యాహ్నం 1.30 గంటలకు చూస్తే 3 శాతానికిపైగా లాభంతో రూ. 401 వద్ద ట్రేడవుతోంది.ఏపీ పోలీస్ నుంచి రూ. 25 కోట్ల ఆర్డర్! మే 27, 2025న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో, రైల్‌టెల్.. ఆంధ్రప్రదేశ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (టెక్నికల్ సర్వీసెస్) కార్యాలయం నుంచి రూ. 25 కోట్లకు పైగా విలువైన వర్క్ ఆర్డర్‌ను అందుకున్నట్లు తెలిపింది. ఈ కాంట్రాక్ట్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని ఎడ్జ్ డివైజ్‌ల కోసం ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సొల్యూషన్‌లను సరఫరా చేయడం, ఇన్‌స్టాల్ చేయడం, నిర్వహణకు సంబంధించినది. మొత్తం ఆర్డర్ విలువ పన్నులతో కలిపి రూ. 25,12,94,570 కాగా, ఈ ప్రాజెక్ట్ జూన్ 25, 2025 నాటికి పూర్తవుతుందని అంచనా. ఇది దేశీయ కాంట్రాక్ట్. రైల్‌టెల్ నాన్-రైల్వే ఆదాయ వనరులను మరింత పెంచుతుంది.

రైల్‌టెల్ కంపెనీ నికర లాభం సంవత్సరానికి 46.3 శాతం పెరిగి రూ. 113.4 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ. 77.53 కోట్లుగా ఉంది. కార్యకలాపాల నుంచి వచ్చిన ఆదాయం 57 శాతం భారీ వృద్ధితో రూ. 1,308.28 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో ఇది రూ. 832.7 కోట్లుగా ఉంది.

రైల్‌టెల్ ఎబిటా 53.8 శాతం పెరిగి రూ. 180 కోట్లకు చేరింది. నవరత్న హోదా సాధించిన రైల్‌టెల్.. బ్రాడ్‌బ్యాండ్ ఇంకా వీపీఎన్ సేవల్ని అందిస్తుంది. కంపెనీ నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా 5,000కు పైగా రైల్వే స్టేషన్లను కవర్ చేస్తుంది.గత ఒక్క సంవత్సరంలో 10 శాతం తగ్గినప్పటికీ.. దీర్ఘకాలంలో మంచి లాభాల్ని అందించింది. గత మూడేళ్లలో స్టాక్ ధర 170 శాతానికిపైగా పెరిగింది. 5 సంవత్సరాల్లో ఏకంగా 200 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. మే నెలలోనే రైల్‌టెల్ స్టాక్ 30 శాతానికిపైగా పెరిగింది. ఏప్రిల్‌లో 2 శాతం తగ్గింది. దానికి ముందు మార్చి నెలలో 7.6 శాతం పెరిగింది.

## ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ప్లాన్ల ధరలు ఎలా ఉన్నాయో చూశారా




**న్యూఢిల్లీ-నవభూమి:**ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్, ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవల ద్వారా ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీని అందిస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలో త్వరలో తన కార్యకలాపాలను ప్రారంభించనున్న స్టార్‌లింక్, అత్యాధునిక సాంకేతికతతో అతి తక్కువ ధరల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించనుంది. టెలికమ్యూనికేషన్ శాఖ వర్గాల ప్రకారం, స్టార్‌లింక్ 12 నెలల్లో 600 నుంచి 700 (గిగాబైట్స్ పర్ సెకండ్) బ్యాండ్‌విడ్త్‌తో భారత మార్కెట్లోకి అడుగుపెట్టనుంది. ఈ సేవలు ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగాన్ని విప్లవాత్మకంగా మార్చనున్నాయి.స్టార్‌లింక్ భారత మార్కెట్‌లో సరసమైన ధరలతో పోటీపడనుందని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రారంభ ప్రమోషనల్ ఆఫర్‌లో నెలకు కేవలం రూ.840 ధరకే అపరిమిత డేటా అందించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ ధర దేశీయ టెలికాం దిగ్గజాలైన జియో, ఎయిర్‌టెల్‌లతో పోలిస్తే తక్కువగా ఉండటం విశేషం. అయితే, ఈ ధర ప్రారంభ ఆఫర్‌కు మాత్రమే పరిమితం కావచ్చు. రెగ్యులర్ ప్లాన్‌లు కొంత ఎక్కువ ధరలో ఉండవచ్చని అంచనా.లైట్ ప్లాన్‌ను..ఉదాహరణకు సమీప దేశమైన భూటాన్‌లో స్టార్‌లింక్ రెసిడెన్షియల్ లైట్ ప్లాన్‌ను రూ.3,000, స్టాండర్డ్ రెసిడెన్షియల్ ప్లాన్‌ను రూ.4,200కు అందిస్తోంది. ఇవి వరుసగా 23-100 వేగాలను అందిస్తాయి. భారతదేశంలో కూడా ఇలాంటి సరసమైన ప్లాన్‌లను అందించే అవకాశం ఉంది. అదనంగా, వినియోగదారులు స్టార్‌లింక్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ధర సుమారు రూ.20,000- రూ.30,000 వరకు ఉండవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

**స్టార్‌లింక్ ప్రత్యేకతలు**

సాంప్రదాయ ఇంటర్నెట్ సేవలు వైర్‌లెస్ లేదా ఫైబర్ కేబుల్స్‌పై ఆధారపడితే, స్టార్‌లింక్ ఉపగ్రహాల ద్వారా నేరుగా ఇంటర్నెట్‌ను అందిస్తుంది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో, ఎడారుల్లో లేదా పర్వత ప్రాంతాల్లో కూడా మంచి నెట్ కనెక్టివిటీని పొందవచ్చు. స్టార్‌లింక్ ఇంటర్నెట్ వేగం 100-200 వరకు ఉంటుందని, భవిష్యత్తులో ఇది 600-700 బ్యాండ్‌విడ్త్‌తో అత్యధిక వేగాన్ని అందిస్తుందని ఆయా వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే స్టార్‌లింక్ 125 దేశాల్లో 50 లక్షల మందికి పైగా వినియోగదారులకు సేవలను అందిస్తోంది.

**భవిష్యత్తు అవకాశాలు**

స్టార్‌లింక్ భారతదేశంలో సేవలను ప్రారంభించడానికి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో వంటి దేశీయ టెలికాం సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు మెరుగైన కస్టమర్ సేవలు, సులభమైన ఇన్‌స్టాలేషన్ అందుబాటులో ఉంటాయి. స్టార్‌లింక్ భారతదేశంలో 2030 నాటికి 57 లక్షల కొత్త వినియోగదారులను లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో 5+ విస్తరణతో పాటు, స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ డిజిటల్ విప్లవానికి మరింత ఊపునిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగాల్లో ఇది గణనీయమైన మార్పులను తీసుకురానుంది.

# జర్మనీ వైపు భారత్ చూపు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ దూసుకెళ్తోంది. ఇప్పటికే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్, ఇప్పుడు జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకోవడానికి సిద్ధంగా ఉంది. అంటే ఇప్పటికే జపాన్‌ను దాటి భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అయితే అధికారికంగా ఇందుకు 12 నెలల జీడీపీ గణాంకాలు అవసరమని.. నీతి ఆయోగ్ సభ్యుడు అరవింద్ విర్మానీ చెప్పారు. అప్పటివరకు ఇది అంచనాగానే ఉంటుందన్నారు. ఈ ఏడాది చివరినాటికి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్నారు. ఇక అంతేకాదు, 2027 నాటికి జర్మనీని కూడా దాటేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారాలనే 'బిగ్ టార్గెట్' ను పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భారత్ ఏ రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టాలి. ప్రస్తుత వృద్ధి రేటు ఈ కలను ఎలా నిజం చేయగలదు? అనే వివరాలు తెలుసుకుందాం.జపాన్‌ను అధిగమించి, నాలుగో స్థానానికి భారత్!

అంతర్జాతీయ ద్రవ్య నిధి ఏప్రిల్ 2025 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్' ప్రకారం, 2025 నాటికి భారత్ జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత దశాబ్దంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా బలమైన అడుగులు వేసింది. 2021లో యునైటెడ్ కింగ్‌డమ్‌ను వెనక్కి నెట్టి ఐదో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్‌ను అధిగమించిన తర్వాత, భారత్ అమెరికా, చైనాబీ జర్మనీల తర్వాత నాలుగో స్థానంలో నిలుస్తుంది.తర్వాతి లక్ష్యం జర్మనీ: 2027 నాటికి 5 ట్రిలియన్ ఎకానమీ.. భారత్ తర్వాతి లక్ష్యం జర్మనీని అధిగమించి మూడో స్థానాన్ని కైవసం చేసుకోవడం. ఇందుకోసం ఢిల్లీ 2027 నాటికి 5 ట్రిలియన్ డాలర్లు (సుమారు రూ. 415 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా మారాలనే అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అయితే, ఈ భారీ లక్ష్యాన్ని సాధించడానికి భారత్ నిజంగానే శ్రమించాల్సి ఉంటుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిపుణులు కొన్ని కీలక సంస్కరణలను విజయవంతంగా అమలు చేయాలని సూచిస్తున్నారు.నియంత్రణ నిబంధనలను నేర రహితం చేయడంబీ నిబంధనలను సరళీకృతం చేయడం.వ్యాపార జోన్లు ప్రారంభించి, ప్రగతిశీల మార్పు లను ప్రవేశపెట్టడం.విద్య ఉపాధి కల్పనపై భారీగా పెట్టుబడులు పెట్టడం..సంస్థాగత బలాన్ని నిర్మించడం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడం ఉత్పాదకతను మెరుగుపరచడం.

**భారత్‌కు కలిసి వస్తున్న వృద్ధి రేటు:**

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలుబీ డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధానాలు తిరిగి వస్తున్నప్పటికీ, భారత్ జీడీపీ వృద్ధి రేటు స్థిరంగా, మంచి వేగంతో కొనసాగుతోంది. 2025లో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవనుంది. అంచనా వేసిన జీడీపీ వృద్ధి రేటు 6.2%.

వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భారత్ ఆర్థిక పనితీరును "అద్భుతం"గా అభివర్ణించారు. వృద్ధి పరంగా భారత్ అన్ని +7, +20, దేశాలను అధిగమించిందని ఆయన పేర్కొన్నారు.

2007లో GDPలో తొలి 1 ట్రిలియన్ మార్కును చేరుకోవడానికి దేశానికి 60 సంవత్సరాలు పట్టింది.


2014 నాటికి, ఇది \$2 ట్రిలియన్ మార్కును దాటింది.కోవిడ్-19 మహమ్మారి వల్ల కలిగిన అంతరాయాలు ఉన్నప్పటికీ, 2021లో ఆర్థిక వ్యవస్థ \$3 ట్రిలియన్లకు పెరిగింది.

ఇప్పుడు, కేవలం నాలుగేళ్ల తర్వాత, భారత్ \$4.3 ట్రిలియన్లకు చేరుకునే మార్గంలో ఉంది.ప్రస్తుత వృద్ధి రేటుతో భారత్ ప్రతి 1.5 సంవత్సరాలకు \$1 ట్రిలియన్‌ను తన జీడీపీకి జోడించగలదని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ వేగం కొనసాగితే, 2032 చివరి నాటికి దేశం \$10 ట్రిలియన్ (సుమారు రూ. 830 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశం ఉంది.

"అమెరికా, చైనాబీ జర్మనీ మాత్రమే మనకంటే పెద్దవి. మనం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే, మరో 2 నుంచి 3 సంవత్సరాల్లో మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతాము" అని నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం అన్నారు.

భారత్ వృద్ధి ఆకట్టుకునే విధంగా ఉన్నప్పటికీ, ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన యునైటెడ్ స్టేట్స్0.3 ట్రిలియన్ చైనా కంటే ఇంకా భారీగా వెనుకబడి ఉంది. అయినప్పటికీ, భారత్ తన స్థిరమైన వృద్ధి వేగంతో ముందుకు సాగుతోంది.

## గుడ్ న్యూస్..వరుసగా రెండోరోజు తగ్గిన బంగారం ధరలు..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. నిన్న పెరిగిన వెండి ధరలు కూడా ఈరోజు తగ్గాయి. నేడు (మే 28న) మీరు బంగారం లేదా వెండి కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళితే మాత్రం ముందుగా తాజా ధరలను తెలుసుకుని వెళ్లండి.ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు ఉదయం 6.40 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.160 తగ్గిపోయి రూ.97,470కి చేరుకుంది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.160 పడిపోయి రూ. 89,340కి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.160 తగ్గి రూ.97,620కి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.89,490గా ఉంది.వెండి ధరల్లో మార్పు..ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా స్వల్పంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో కేజీ వెండి ధర 200 రూపాయలు తగ్గిపోయి రూ.99,900కు చేరుకుంది. ముంబై, బెంగళూరు, పూణే, లక్నో, పాట్నా, సూరత్, అయోధ్య ప్రాంతాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. మరోవైపు హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడలో కూడా కేజీ వెండి రేటు 200 రూపాయలు పడిపోయి రూ.110,900కి చేరింది. కానీ చెన్నై, మధురై, పాండిచ్చేరి, త్రివేండ్రం ప్రాంతాల్లో మాత్రం వెండి ధరలు రూ.100 పెరిగి రూ.111,200 స్థాయికి చేరుకున్నాయి.

## భారత్ దాడితో పాక్ ఎయిర్‌బేస్ భూగర్భ కేంద్రం వద్ద భారీ గుంత

**న్యూఢిల్లీ-నవభూమి:**'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకు పడింది. భారత్ చేపట్టిన ఈ దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాక్.. ప్రతిదాడులకు యత్నిం చింది. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యం గా చేసుకుంది. అయితే, పాక్ యత్నాలను మన త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. సరిహద్దులు దాటకుండానే పాకిస్థాన్ వైమానిక స్థావరాలు, రాడార్ కేంద్రాలపై బ్రహ్మోస్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేసి ధ్వంసం చేసింది.భారత్ చేసిన ఈ దాడిలో మురీద్ ఎయిర్ బేస్ కు తీవ్ర నష్టం వాటిల్లినట్టు తాజాగా వెల్లడైంది. ఆ వైమానిక స్థావరంపై భారత్ జరిపిన దాడుల తీవ్రతను హై-రిజల్యూషన్ శాటిలైట్ ఫోటోలు స్పష్టం చేస్తున్నాయి. పాక్ వాయుసేన భూగర్భ కేంద్రానికి కేవలం 30 మీటర్ల దూరంలో మూడు మీటర్ల వెడల్పుతో భారీ గుంత ఏర్పడినట్లు ఫోటోల్లో కనిపిస్తోంది. అంతేగాక, డ్రోన్ హ్యాంగర్ల పక్కన ఉన్న భవనం పైభాగం లోనూ నష్టం సంభవించింది.దాడికి ముం దు ఏప్రిల్ 16 న శాటిలైట్ తీసిన ఫోటోల్లో మురీద్ ఎయిర్ బేస్‌లోని ఓ భవనం సాధారణంగా కనిపిస్తుం డగా.. మే 10 దాడి తర్వాత ఆ భవనం పూర్తిగా దెబ్బతిన్నది. భవనం పైభాగం నుజ్జునుజ్జు కావడం, గోడలకు పగుళ్లు స్పష్టంగా కనిపి స్తున్నాయి. ఈ ఎయిర్ బేస్ నియంత్రణ రేఖకు 150 కిలోమీటర్ల దూరంలో చక్వాల్ జిల్లాలో ఉంది. ఈ ఎయిర్ బేస్ పాక్ ఆర్మీకి చాలా కీలకం.మరోవైపు నూర్ ఖాన్ వైమానిక స్థావరం కూ డా తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ఈ వైమానిక స్థావ రం.. రావల్పిండి, ఇస్లామా బాద్ మధ్య వ్యూహా త్మకంగా ఉంది. ఏప్రిల్ 25న దాడికి ముందు అక్కడ సౌకర్యాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే 10న తీసిన ఫోటోల్లో రెండు కమాండ్ అండ్ కంట్రోల్ ట్రైలర్ ట్రక్కులు ధ్వంసమైనట్టు చూపుతున్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ గురువారం 28 । మే । 2025



# థియేటర్ల బంద్ వ్యవహారం.. జనసేన నేత సస్పెండ్

గత వారం పదిరోజులుగా తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్‌గా ఉన్న థియేటర్ల బంద్ విషయంలో మంగళవారం మరో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. థియేటర్ బంద్ వెనక జనసేన పార్టీ కీలక నేత, అనుశ్రీ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో నిజనిజాలు తేలే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశించింది. రాజమండ్రి ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి అత్తి సత్యనారాయణను తొలగిస్తున్నట్లు పార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. ఇప్పుడు ఈ విషయం అటు సినీమాతో పాటు, రాజకీయాల్లోనూ సంచలనంగా మారింది.సినిమా హాళ్ల బంద్ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలని ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని అన్న డిప్యూటీ సీఎం స్పష్టం చేయడంతో థియేటర్ల బంద్‌కు సంబంధించి మంత్రి కందుల దుర్గేష్ విచారణకు ఆదేశించారు. దీంతో అధికారులు విచారణ చేపట్టగా.. ఈ వ్యవహారంలో సత్యనారాయణ పాత్ర ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు.

అంతే కాకుండా థియేటర్ల బంద్ అంశం తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రారంభమైందని, అక్కడి నుంచే తెలంగాణకు ఆపాదించారంటూ దిల్ రాజు కూడా చెప్పుకొచ్చారు. ఈ ప్రకటనతో వెంటనే అప్రమత్తమైన జనసేన అధిష్టానం దీనిపై విచారణ జరిపి సత్యనారాయణ ప్రమేయం ఉన్నట్లు తేల్చారు.

నవచిత్ర





## అందంతో కవ్విస్తున్న రవీనా టాండన్ కూతురు

నటవారసులు చాలా మంది సినీపరిశ్రమకు పరిచయం అవుతున్నారు. కానీ వీళ్లలో ఎవరూ అంతగా ప్రభావం చూపడం లేదు. అందంతో లేదా నటనతో మెప్పించలేక తడబడుతున్నారు. ఇటీవలి కాలంలో జాన్వీకపూర్, సారా అలీ ఖాన్, అనన్య పాండే మాత్రమే నటవారసులలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాతి జనరేషన్ లో చాలా మంది పెద్ద తెరకు పరిచయమైనా కానీ, ప్రయోజనం లేదు. వారి నటప్రదర్శన అంతగా ఆకట్టుకోవడం లేదు. కనీసం అందచందాలు, గ్లామర్ ఎలివేషన్ పరంగానూ ఎవరూ మెప్పించలేకపోయారు. కొత్త తరం నటీనటులను చూసాక .. ప్రేక్షకులు పూర్తిగా పెదవి విరిచేస్తున్నారు. కానీ వీళ్లందరికీ భిన్నంగా మేటి కథానాయిక రవీనాటాండన్ కుమార్తె రాషా తడానీ చంపుతోంది. రాషా అందచందాలు, మేని విరుపులకు కుర్రకారులో గుబులు పుడుతోంది. సినీపరిశ్రమలో పేరున్న బిజినెస్ మ్యాగ్నెట్స్ తడానీలు. హిందీ బెల్ట్ లో పంపిణీ రంగం సహా సినీ నిర్మాణ రంగంలో తడానీలు పెద్ద స్థాయి వ్యక్తులు. అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన రాషా పరిశ్రమకు పరిచయం కాక ముందే అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు తన మమ్మీ లెగసీని ముందుకు తీసుకెళ్లడానికి చాలా శ్రమిస్తోంది. రవీనా తరహాలోనే అద్భుతమైన డ్యాన్సులతో అదరగొడుతోంది. రాషా ఇటీవల అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ సరసన ఆజాద్ అనే చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో అదిరిపోయే స్పెషల్ నంబర్ లో కూడా నర్తించింది. రాషా నటన, అందచందాలకు మంచి మార్కులే వేశారు. ఇక ఇదే హుషారులో రాషా తడానీ టాలీవుడ్ లో అగ్ర హీరోల సరసన నటించడానికి ఎక్కువ సమయం పట్టదని ఊహిస్తున్నారు. రాషా టాలీవుడ్ కి తెలుగు చిత్రసీమలో ప్రవేశిస్తే ఇక్కడ ఒక ఊపు ఊపడం ఖాయం. ఈ టీనేజీ బ్యూటీ సహజ సౌందర్యం, ఒడ్డు పొడుగు, మత్తెక్కించే కళ్లు ప్రధాన ఆకర్షణ. అందుకే రాషా వేగంగా టాలీవుడ్‌లో దూసుకెళుతుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఇండస్ట్రీలో ప్రవేశించేందుకు అవకాశం ఉన్న నవతరం హీరోలకు కూడా రాషా బెస్ట్ ఆప్షన్‌గా మారుతుందనడంలో సందేహం లేదు. అయితే రాషా తడానీ నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ చిత్రంలో నటిస్తుందని ప్రచారం సాగినా కానీ, ఆ తర్వాత ఈ మూవీ గురించిన సమాచారం ఏదీ బహిర్గతం కాలేదు. అటు హిందీలో పలు చిత్రాలకు రాషా తడానీ సంతకాలు చేసిందని తెలుస్తోంది.

## జాన్వీ కోలీవుడ్ డెబ్యూ ఆ హీరోతోనా?



జాన్వీ కపూర్ కోలీవుడ్ డెబ్యూ ప్రయత్నాలు మొదలు పెట్టిందా? చెల్లెలు ఖుషీ కపూర్ కంటే ముందుగానే అక్క లాంచ్ అవుతుందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్...టాలీవుడ్ కెరీర్ దేదీ ప్యమా నాంగా సాగిపోతుంది. రెండు భాషల్లోనూ బిజీ నాయికగా కొనసాగుతుంది. దేవర చిత్రంతో పాన్ ఇండియాలోనూ పరిచయమైంది. ప్రస్తుతం రామ్ చరణ్ కి జోడీగా పెద్దిలో నటిస్తుంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో జాన్వీ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి నెలకొంది. జాన్వీ నేడు ఇంత బిజీ అయిందంటే అందుకు కారణం డాడ్ బోనీకపూర్ ప్లానింగ్. తండ్రి సూచనలు.. సలహాలు పాటిస్తూనే ఈ దశకే చేరుకుంది. అయితే కోలీవుడ్ లో మాత్రం ఇంకా లాంచ్ అవ్వలేదు. తొలుత అక్కడే లాంచ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్యపడలేదు.ఈ నేపథ్యంలో రెండవ కుమార్తె నైనా తమిళ్‌లో లాంచ్ చేసి...టాలీవుడ్ తో బ్యాలెన్స్ చేయాలని బోణీ కపూర్ భావించారు. కానీ అంతకంటే ముందే జాన్వీ లాంచ్ అయ్యేలా కనిపిస్తోంది. ఇటీవలే బోణీ కపూర్ చెన్నైలో ధనుష్ తో భేటీ అయినట్లు సమాచారం. దీనిలో భాగంగా జాన్వీ కపూర్ డెబ్యూ విషయంలో ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. అదే నిజమైతే ధనుష్ 57వ చిత్రంతోనే జాన్వీ లాంచ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ చిత్రాన్ని ధనుష్ స్వీయా దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం ధనుష్ ఇడ్లీకడై చిత్రీకరణ పూర్తి చేసి రిలీజ్ పనుల్లో ఉన్నాడు. ఈ చిత్రాన్ని ఆయనే స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తున్నాడు. బాలీవుడ్ లో 'తేరే ఇష్క్ మే'లో నటిస్తున్నాడు. ఈ రెండు చిత్రాల అనంతరం ధనుష్ 56వ చిత్రం మారి సెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతుంది. అనంతరం 57వ చిత్రం పనుల్లో ధనుష్ బిజీ అవుతాడు.

## రఫ్ఫాడిస్తున్న రాయ్ లక్ష్మీ



రాయ్ లక్ష్మీ అలియాస్ రత్తాలు ప్రస్తుతానికి సోషల్ మీడియా ప్రమోషన్స్‌తో సరిపెట్టుకుంటోంది. గత కొంతకాలంగా రాయ్ లక్ష్మీ షేర్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్‌గా మారుతున్నాయి. తాజాగా మరోసారి రత్తాలు ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. లక్ష్మీ రాయ్ బ్లూ అండ్ బ్లూ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. ఈ బ్యూటీ అందాల ఆరబోతకు ఎంతమాత్రం వెనకాడదు. చుట్టూ కొండలు, మధ్యలో స్విమ్మింగ్ పూల్, అక్కడ రాయ్ లక్ష్మీ ఫోజులు... ఇది చూడగానే రత్తాలు తగ్గేట్టే లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మెగాస్టార్ ఖైదీ నంబర్ 150 లో రత్తాలు పాట చాలా పాపులరైంది. కానీ ఇటీవల లక్ష్మీరాయ్‌కి సరైన అవకాశాల్లేవ్. కొన్ని సినిమాల్లో నటి స్తోంది. కానీ వాటికి సంబంధించిన అప్ డేట్లు ఏవీ రాలేదు. బాలీవుడ్ లో ఆఫీసర్ అర్జున్ సింగ్- ఐపీఎస్ బ్యాచ్ 2000 అనే చిత్రంలో ఐటెమ్ నంబర్ లో ఆడిపాడింది. అలాగే ఝాన్సీ- సిండ్రెల్లా- ఆనంద భైరవి అనే చిత్రాలు సెట్స్‌పై ఉన్నాయని ప్రచారం సాగింది. కానీ వీటిలో ఏది రిలీజవుతోంది .. ఏ మూవీ మధ్యలో ఆగిపోయింది? అనే దానిపై ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతానికి రాయ్ లక్ష్మీ తనదైన శైలిలో ఆస్వాధనల్లో మునిగి తేల్తోంది.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద..తాతకు నివాళులు అర్పించిన జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు తెదేపా నేతలు బుధవారం ఆయనకు నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తెదేపా నేతలు బుధవారం ఆయనకు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి ఫ్యామిలీ మెంబర్స్ ఎన్టీఆర్‌కు అంజలి ఘటించారు.జూనియర్ ఎన్టీఆం కల్యాణ్ రామ్ సొదరులు ఇరువురు తెల్లవారుజామునే ఎన్టీఆర్ ఘాట్‌ని సందర్శించి ఘాట్‌పై పూలు చల్లి నివాళులర్పించారు. అపంతరం అక్కడే కూర్చోని తాత ఎన్టీఆర్‌ని గుర్తు చేసుకున్నారు. ఇంతుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

## నాగార్జున,బాలయ్యను కలుపుతున్న జైలర్

### జైలర్ 2 ప్రతినాయకుడిగా నాగార్జున?.. పోలీసాఫీసర్‌గా బాలయ్య!



ఏడాదిన్నర క్రితం జైలర్ సినిమాతో తమిళనాట సరికొత్త రికార్డులు తిరగరాసిన రజనీ కాంత్ గతేడాది వేట్టయాన్ సినిమాతో పలకరించిన విషయం తెలిసిందే. ఈయేడు యువ సంచలనం లోకేశ్ కనకరాజ్ తో చేస్తున్న కూలీ షూటింగ్ పూర్తి చేసుకోగా ఆగష్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇదిలాఉండగా.. జైలర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన దర్శకుడు నెల్సన్ తో ప్రస్తుతం జైలర్2 చేస్తూ చాలా బిజీగా ఉన్నాడు. ఇప్పటికే కూలీ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, అమీర్‌ఖాన్, షౌబిన్ షాహిర్, శృతిహాసన్ వంటి అగ్ర తారలు నటిస్తుండడంతో ఇప్పుడీ చిత్రం టాక్ ఆఫ్ ది ఇండియాగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే రజనీ తర్వాతి సినిమా విషయంలోనూ అలాంటి వార్తలు మరోసారి వినిపిస్తూ సినిమా ఇండస్ట్రీలను షేక్ చేస్తున్నాయి.'జైలర్' సినిమాతో రజనీకాంత్ అభిమానులనే కాకుండా తమిళ, తెలుగు అన్ని వర్గాల ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకొన్న దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2' పై ఉన్న భారీ అంచనాలను దృష్టిలో ఉంచుకొని మరింత ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు. రజనీకాంత్ ఇందులో పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తుండగా, ఈ సినిమాలో ఆయనతో తలపడే విలన్‌గా నాగార్జున నటించనున్నట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'కూలీ' చిత్రంలో వీరిద్దరూ పోటాపోటీగా ఉండే పాత్రలను పోషిస్తున్నారు.జైలర్2 లో విలన్ పాత్ర కోసం కొన్ని పేర్లు పరిశీలించినా, చివరకు 'కూలీ' చిత్రంలో సైమన్‌గా నాగార్జున లుక్, పెర్ఫార్మెన్స్ చూసి దర్శకుడు నెల్సన్ తన సినిమాకు ఆయనే విలన్ అని ఫిక్స్ అయ్యారట. వెంటనే నాగార్జునను కలవడం, కథ, పాత్ర నచ్చడంతో నాగార్జున సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలుస్తోంది. 'జైలర్ 2' చిత్రానికి సంబంధించి ఇప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తవగా... మూడో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది. ఇందులోనే రజనీకాంత్ నాగార్జున పాల్గొనే భారీ యాక్షన్ ఎపిసోడ్‌లు చిత్రీకరించాలని దర్శకుడు నెల్సన్ ప్లాన్ చేస్తున్నారు.

## లక్నోపై మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అరుదైన రికార్డు..ఏకైక ఆటగాడిగా..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ 2025లో మే 27న జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీతన కెరీర్‌లో మరో అరుదైన రికార్డ్ చేరుకున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ పై మ్యాచ్‌లో కేవలం 24 పరుగులు అవసరమైన కోహ్లీ, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుతూ టీ20ల్లో ఒకే ఫ్రాంచైజీ తరపున 9000 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనతతో కోహ్లీ మరోసారి తన స్థాయిని నిరూపించుకున్నాడు. ఇప్పటివరకు ఐపీఎల్, ఛాంపియన్స్ లీగ్ టీ20లతో కలిపి తరపున ఆయన 9003 పరుగులు చేసి అగ్రస్థానంలో నిలిచారు. కోహ్లీ తర్వాతి స్థానాల్లో రోహిత్ శర్మ (ముంబయి ఇండియన్స్ - 6060), జేమ్స్ విన్స్ (హాంప్షైర్ %-% 5934), సురేశ్ రైనా (సీఎస్‌కే -5529), ఎంఎస్ ధోని (సీఎస్‌కే -5314) ఉన్నారు.

కోహ్లీ ఆరంభం..లక్నో టీమ్ పెట్టిన భారీ స్కోరు 227/3 ను ఛేదించేందుకు దిగిన %=జదీ%కి, కోహ్లీ ఆరంభంలోనే దుమ్ము రేపారు. కేవలం ఐదో ఓవర్‌లోనే 24 పరుగులు పూర్తి చేసి 9000 పరుగుల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ క్రమంలో విరాట్ బ్యాటింగ్ స్టైల్, శాట్స్ చూశాక అభిమానులు మంత్రముగ్ధులయ్యారు. కోహ్లీ ఇంతవరకు ఐపీఎల్‌లో 7500 పైగా పరుగులు చేసి అగ్రగామిగా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆర్సీబీ తరపున 9000 పరుగులు చేయడం ద్వారా మరో మైలురాయి చేరుకున్నారు.

## చారిత్రాత్మక ఛేజ్ నమోదు చేసిన బెంగళూరు



**న్యూఢిల్లీ -నవభూమి:** ఐపీఎల్ 2025లో మంగళవారం, మే 27న లక్నో సూపర్ జైయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి, %=జదీ% ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించింది. ఇది లక్నోలోని ఎకానా స్టేడియంలో అత్యధిక పరుగుల ఛేదనగా నిలిచింది. ఆర్సీబీ లీగ్ దశలో అన్ని ఏడు అవే మ్యాచ్‌లను గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. లక్నోలో ఇది అత్యధిక ఛేజింగ్, ఆర్సీబీ చేసిన అత్యధిక ఛేజింగ్, ఐపీఎల్‌లో మూడో అత్యధిక ఛేజింగ్‌గా నిలిచింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించింది. తద్వారా, వీరు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌తో గురువారం తలపడతారు. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ శుక్రవారం జరుగుతుంది.లక్నో సూపర్ జైయింట్స్ బ్యాటింగ్..మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జైయింట్స్ 227/3 స్కోరు సాధించింది. కెప్టెన్ రిషభ్ పంత్ తన రెండో ఐపీఎల్ శతకాన్ని నమోదు చేశాడు. 61 బంతుల్లో 118 పరుగులు చేశాడు. మిచెల్ మార్ష్ కూడా 37 బంతుల్లో 67 పరుగులు చేసి మంచి భాగస్వామ్యాన్ని అందించాడు.

నవక్రీడ

## సెంచరీ హీరో పంత్‌కు జరిమాన.. 30 లక్షల ఫైన్



**న్యూఢిల్లీ-నవభూమి:** లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు .. 30 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు ఫైన్ వేశారు. అయితే లక్నో ప్లేయర్లకు కూడా 12 లక్షల జరిమానా విధించారు. దీంట్లో ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. ఈ సీజన్‌లో ప్రవర్తనా నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది. అందుకోసమే పంత్‌కు 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగితా ఆటగాళ్లకు 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు. హై స్కోరింగ్ గేమ్‌లో ఆర్సీబీ జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై విజయం సాధించింది. రిషబ్ పంత్ సెంచరీ చేసినా తమ జట్టుకు విక్టరీని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతను 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆర్సీబీ ఈ గెలుపుతో క్వాలిఫయర్ 1కు వెళ్లింది. గురువారం చండీఘడ్‌లో ఆ జట్టు పంజాబ్ కింగ్స్‌తో ఆడనున్నది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083